

భార్యను గెలిపిస్తే ఫ్రీ కటింగ్ అంటూ ప్రచారం 2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం | 05 డిసెంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 91 | పేజీలు : 12 | వెల : 5/-

# ఆదిలాబాద్‌కు ఆకాశయానం!

## ఏడాదిలో ఎయిర్‌పోర్ట్ నిర్మించి, పరిశ్రమలు రప్పిస్తాం

- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ సీఎం హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడి





**ఆదిలాబాద్- నీలగిరివార్త :** ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్ పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాది లోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో

మిగతా 2వ పేజీలో..



# భారత్ చేరుకున్న పుతిన్

- ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ
- ఇరువురు నేతలు కలసి ప్రధాని నివాసానికి చేరిక
- నేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు

**న్యూఢిల్లీ - నీలగిరివార్త :** రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు.

2 లో..




# హిల్ట్ పాలసీతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం

- పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించన కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :** హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..

# భవిష్యత్‌లో ఏఐదే ప్రపంచం

- 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమికి ప్లాన్
- వేయికోట్ల రూపాయలతో స్టార్టప్‌లను ప్రోత్సహిస్తాం
- క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్
- నీతి ఆయోగ్ క్వాంటం సదస్సులో భట్టి, శ్రీధర్ బాబు




**హైదరాబాద్- నీలగిరివార్త :** రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రపంచాన్ని శాసిస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమికి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన క్వాంటం పవర్డ్ ఎకానమీ స్ట్రాటజీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీ గురించి దేశం చర్చిస్తుంది.. దాని ఆవిష్కరణకి తెలంగాణను ఎంచుకున్నందుకు నీతి ఆయోగ్‌కి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. డిజిటల్, టాలెంట్ కి హైదరాబాద్ కి కేంద్రంగా మారింది అన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టెక్నాలజీని ప్రమోట్ చేసే పనిలో ఉన్నారు.. నీతి ఆయోగ్ కూడా గ్లోబల్ సమ్మిట్ లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం.. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అన్ని రంగాల

మిగతా 2వ పేజీలో..

# హెల్త్ సెక్యూరిటీ బిల్లు

## లోక్‌సభలో ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** లోక్‌సభలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ హెల్త్ సెక్యూరిటీ సెస్, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. రెండు ప్రయోజనాల రీత్యా కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఒకటి ఆరోగ్య భద్రత, రెండు జాతీయ భద్రత ఈ రెండు అంశాలపై ఈ బిల్లును రూపొందించినట్లు సీతారామన్ తెలిపారు. ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులపైనే ఉదాహరణకు పాన్ మసాలా వంటి వస్తువులపై పన్ను విధించబడుతుందని ఈ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. కాగా, ఈ బిల్లును ప్రతిపక్ష

మిగతా 2వ పేజీలో..



# అఖండ ప్రీమియర్ షో క్యాన్సిల్

- యధావిధిగా నేడు సినిమా విడుదల

అఖండ - 2 ప్రీమియర్స్ కోసం ఎదురుచూస్తున్న బాలకృష్ణ అభిమానులకు సినిమా టీమ్ షాకింగ్ న్యూస్ చెప్పింది.

2 లో..

# పర్యాటక కేంద్రంగా ఉమ్మడి జిల్లా

- తద్వారా స్థానికుకలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి సిఎం రేవంత్
- ఆదిలాబాద్ పర్యటనలో మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఆదిలాబాద్- నీలగిరివార్త :** మినీ కాశ్మీర్ గా పేరొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తద్వారా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. పేదలు కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. గతంలో పాలించిన కేసీఆర్ పుణ్యమా అని ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా తయారైందన్నారు. రూ. 8 లక్షల కోట్ల రూపాయల అప్పుల చేస్తే.. దానికి ప్రతీ నెల ప్రజా ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుంది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన

మిగతా 2వ పేజీలో..



# పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం

- పిటిషన్లపై విచారణలో హైకోర్టు స్పష్టీకరణ

2 లో..

# హిడ్మా ఎన్‌కౌంటర్ బూటకం

- హిడ్మాతో పాటు శంకర్‌లకు చిత్రహింసలు
- చికిత్స కోసం విజయవాడకు వెళితే పట్టుకుని కాల్చివేత
- దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ ప్రకటన



**బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 18 మంది మృతి**

- వివరాలు వెల్లడించిన డీఐజీ కమలోచన్ కశ్యప్

2 లో..

**విశాఖపట్టణం- నీలగిరివార్త :** మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖను విడుదల చేసింది. హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదలైంది. హిడ్మాతో పాటు శంకర్లను పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికిపోయారని మండిపడ్డారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లినట్లు చెప్పారు. కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే

మిగతా 2వ పేజీలో..



# సుప్రీంలో రాహుల్ గాంధీకి ఊరట

- భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసు
- ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి ఉపశమనం లభించింది. రాహుల్‌గాంధీపై ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులను 2026, ఏప్రిల్ 22 వరకు పొడిగించింది. రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ అంశాన్ని వివరంగా విచారిస్తామని తెలిపింది. 2022లో చేపట్టిన భారత్ జోడోయాత్రలో రాహుల గాంధీ భారత సైన్యంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఫిర్యాదుదారు ఉదరు శంకర్ శ్రీవాస్తవ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేయడాన్ని సవాలు చేస్తూ రాహుల్‌గాంధీ దాఖలు

మిగతా 2వ పేజీలో..

# బాలు విగ్రహాన్ని అడ్డుకోవడం దారుణం

- రోశయ్య, బాలసుబ్రమణ్యం ఒకప్రాంతం వారు కాదు
- బిఆర్ఎస్ సెంటిమెంట్ రాజకీయాలు ఆపాలి
- రోశయ్య వర్ధంతి సభలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ సెంటిమెంట్‌తో భారత రాష్ట్ర సమితి రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదని అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో పాల్గొని ప్రసంగించారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. సెంటిమెంట్ రగల్చి బీఆర్ఎస్ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేవుళ్ల విషయంలో సీఎం ఒక సామెతగా చెప్పారని.. దాన్ని రాజకీయం చేయడం

మిగతా 2వ పేజీలో..



2 లో..

# పాతబస్తీలో యువకుడి దారుణ హత్య

- రియల్ వ్యాపారి జునైద్‌గా గుర్తింపు

పాతబస్తీలో కత్తిపోట్లతో పడి ఉన్న వ్యక్తిని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.



# సైబర్ నేరగాళ్ల షాక్

- పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లు హ్యాక్

2 లో..

# బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 18మంది మృతి

**వివరాలు వెల్లడించిన డీఐజీ కమలోచన్ కశ్యప్**

**రాయపూర్- నీలగిరివార్త :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపుర్–దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 9 మంది మహిళలతో సహా మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. బీజాపూర్‌లో డీఐజీ కమలోచన్ కశ్యప్, ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్‌తో కలిసి ఎన్‌కౌంటర్ వివరాలను గురువారం వెల్లడించారు. ఎన్‌కౌంటర్ నుంచి ప్రాణాలతో బయటపడిన మావోయిస్టులు త్వరగా లొంగిపోతే మంచిదని, లేకుంటే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. కాల్పుల్లో మృతి చెందిన వారిపై రూ.1.3 కోట్ల రివార్డు ఉందని చెప్పారు. మృతుల్లో మావోయిస్టు పీఎల్జీ రెండో బెటాలియన్ కమాండర్ వెల్ల మోడియంతో పాటు కంపెనీ నెంబర్ 2, 7లకు చెందిన కీలక మావోయిస్టులు.. రైను ఓఎం, సన్ను అవలం, నందా మిడియం, లాలు, రాజు పూణెం, రమేష్ కవాసి, లక్ష్మీ తాటి, బండి, మద్వి, సుకీ లేఖం, సోమ్డి కుంజం, చందు కుర్సం, మాసే, రీనా మార్కం, సోనీ మద్వి, సంగీత పద్దంగా గుర్తించామన్నారు.

# పాతబస్తీలో యువకుడి దారుణ హత్య

**రియల్ వ్యాపారి జునైద్‌గా గుర్తింపు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ నగరంలోని పాతబస్తీలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. రెయిన్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి కత్తి పోట్లతో పడి ఉన్నట్లు పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు బాధితుడిని హుటాహుటిన సంతోష్‌నగర్‌లోని యశోదా ఆస్పత్రికి తరలించారు. అయితే తీవ్రంగా గాయపడిన సదరు వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు పాతబస్తీ రెయిన్ బజార్‌కు చెందిన మహమ్మద్ జునైద్ (30)గా గుర్తించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన జునైద్‌ను కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణారహితంగా కత్తులతో పొడిచారని.. తీవ్రంగా గాయపడిన జువైద్‌ను ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమించి మృతిచెందాడని పోలీసులు తెలిపారు. అనంతరం జునైద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

# అఖండ ప్రీమియర్ షో క్యాన్సిల్

**హైదరాబాద్ - నీలగిరివార్త :** అఖండ 2 ప్రీమియర్స్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న బాలకృష్ణ అభిమానులకు సినిమా టీమ్ షాకింగ్ న్యూస్ చెప్పింది.ఒకరోజు ముందుగానే ప్రీమియర్స్‌తో సినిమా ప్రారంభించాలని అనుకున్నారు. కానీ, చివరి నిమిషంలో టెక్నికల్ ఇష్యూస్ కారణంగా సినిమా ప్రీమియర్స్ క్యాన్సిల్ చేసినట్లుగా సినిమా టీమ్ ప్రకటించింది. 'ఈరోజు వేయాల్సిన అఖండ ప్రీమియర్స్ టెక్నికల్ ఇష్యూస్ వల్ల క్యాన్సిల్ అయ్యాయి. మేము సినిమా షో వేయడానికి చాలా ప్రయత్నించాం, కానీ కొన్ని మా చేతుల్లో లేకుండా పోయాయి. సారీ ఫర్ ది ఇన్‌కన్వీనియన్స్' అంటూ సంస్థ 14 రీల్స్ ప్లస్ అధికారిక ట్విట్టర్ ఖాతా నుంచి పోస్ట్ పెట్టింది. నిజానికి, అమెరికా సహా ఇండియాలో కూడా ప్రీమియర్స్ పెద్ద ఎత్తున ప్రదర్శించాలని ప్లాన్ చేశారు. కానీ, టెక్నికల్ ఇష్యూస్ కారణంగా ఇప్పుడు ఆ ప్రీమియర్స్ ప్రదర్శన నిలిపివేస్తున్నట్లు సినిమా టీమ్ అధికారికంగా ప్రకటించింది. అయితే ఓవర్సీస్ రివ్యూస్ మాత్రం యధావిధిగా పడనున్నాయని ప్రకటించారు. సినిమా రేపు ఉదయం యధావిధిగా రిలీజ్ అవుతుందని పేర్కొంది.

# పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం

**పిటిషన్లపై విచారణలో హైకోర్టు స్పష్టీకరణ**

**హైదరాబాద్- నీలగిరివార్త ::** పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల పక్రియలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ఎస్ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు.. పిటిషన్లపై విచారణ ముగించింది.

# సైబర్ నేరగాళ్ల షాక్

**పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లు హ్యాక్**

**హైదరాబాద్- నీలగిరివార్త:** తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఇటీవలే హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన సైబర్ క్రిమినల్స్.. తాజాగా రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లను పనిచేయకుండా చేశారు. దీంతో గద పది రోజులుగా రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లు పూర్తిగా నిలిచిపోయాయి. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి.

# కారు టైరు పేలి వ్యక్తి మృతి

**మృతుడు హైదరాబాద్ వాసిగా గుర్తింపు**

**చీరాల- నీలగిరివార్త :** బంధువుల తరపు అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాద సంఘటన బాపట్ల జిల్లా కారంచేడు, చీరాల నూతన జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన మనోహర్ రాజు తన సోదరుడు నిరీక్షణ రాజు, మిత్రుడు జాన్ సన్ తో కలిసి చీరాల మండలం వాడరేవులో మృతి చెందిన బంధువును పరామర్శించేందుకు కారులో బయలుదేరారు. కారంచేడు సమీపానికి చేరుకోవడంతో వారి ప్రయాణిస్తున్న కారుకు రన్నింగ్‌లో టైరు పేలి పోయింది. దీంతో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి గాల్లో పల్టీలు కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో సీట్‌బెల్ట్ పెట్టుకున్నప్పటికీ మనోహర్ రాజు (45) తలకు తీవ్రమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన సోదరుడు నిరీక్షణ రాజు, జాన్ సన్‌కి గాయాలయ్యాయి. విషయం గమనించిన స్థానికులు అంబులెన్స్‌కి, పోలీసులకి సమాచారమిచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం చీరాల వైద్యాశాలకు తరలించారు.

# భారత్ చేరుకున్న పుతిన్

- ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ
- ఇరువురు నేతలు కలసి ప్రధాని నివాసానికి చేరిక
- నేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు



**న్యూఢిల్లీ - నీలగిరివార్త :** రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా–రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి ఢిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా–రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11.00: పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.

# హిల్ట్ పాలసీతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం

మొదటిపేజీ తరువాయి..

రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి



తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ఇక్కడితో వదిలిపెట్టదని, కాంగ్రెస్ పార్టీ హిల్ట్ పాలసీ కుంభకోణంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలోని కాలనీల ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తామని తెలిపారు.

# ఆదిలాబాద్‌కు ఆకాశయానం!

మొదటిపేజీ తరువాయి..

విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం–అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబ డిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష



ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్–2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు.

# భవిష్యత్‌లో ఏఐదే ప్రపంచం

మొదటిపేజీ తరువాయి..

పెట్టుబ డులు ఆహ్వానిస్తున్నాం.. యంగ్ ఇం డియా స్టార్టప్ కోసం ఫండింగ్ చేయాలని నిర్ణయించాం.. 1000 కోట్ల రూపా యలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. 'క్వాంటం సిటీ'గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించామన్నారు. గచ్చిబౌలిలోని 'ఐఐఐటీ హైదరాబాద్'లో 'నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం అండ్ తెలంగాణ క్వాంటం స్ట్రాటజీని గురువారం డిప్యూటీ సీఎం భట్టి




విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు.

# వార్డు మెంబర్ గెలుపుకోసం నానా తంటాలు

**భార్యను గెలిపిస్తే ఫ్రీ కటింగ్ అంటూ ప్రచారం**

**సిద్దిపేట- నీలగిరివార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఓట్ల పండగలో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు కోతులను తరిమిస్తామని హామీ ఇవ్వగా, కొందరు రకరకాల హామీలు ఇస్తున్నారు. పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని అన్ని పంచాయతీ, గ్రామ, వార్డు పరిధిలో ఎన్నికల హీట్ పెరిగిపోయింది. ప్రధాన పార్టీలు బలపరచిన సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులు ప్రచారం హోరాహోరీగా సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఓటర్లను ఆకర్షించేందుకు వివిధ రకాల ఆఫర్లు ప్రకటిస్తున్నారు. డబ్బు పంచడం ఓ ఎత్తు అయితే.. కొందరు చీరలు, వివిధ రకాల వస్తువులను బహుమతిగా అందిస్తున్నారు. ఈ క్రమంలో ఓ వార్డ్ మెంబర్ ఎన్నికల ప్రచారం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. తన భార్యను వార్డు మెంబర్‌గా గెలిపిస్తే.. ఐదేళ్ల పాటు ఫ్రీగా కటింగ్ చేస్తానని ఆమె భర్త ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ చక్కర్ల కొడుతోంది..నా భార్యని వార్డ్ మెంబర్‌గా గెలిపిస్తే మగవారందరికీ కంటింగ్, షేవింగ్ ఫ్రీగా చేస్తానని ఓ భర్త



వినూత్న ప్రచారం చేస్తున్నాడు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రఘోత్తంపల్లిలో ఓ మహిళ వార్డ్ మెంబర్‌గా పోటీ చేస్తోంది. ప్రస్తుతం అన్ని పంచాయతీల్లో సర్పంచ్, వార్డు మెంబర్లు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో రఘోత్తంపల్లిలో వార్డ్ మెంబర్‌గా పోటీ చేస్తున్న మహిళ కూడా ప్రచారం మొదలెట్టింది. సదరు మహిళ భర్త క్షురకుడు కావడంతో ప్రచారం వినూత్నంగా మొదలెట్టాడు. తన భార్యను వార్డ్ మెంబర్‌గా గెలిపిస్తే.. వార్డులోని మగవారందరికీ ఐదేళ్ల పాటు కటింగ్ , షేవింగ్.. ఫ్రీగా చేస్తానని చెబుతున్నాడు. ఇంటింటికీ వెళ్లి ఈ ఆఫర్ చెబుతూ.. తన భార్యను గెలిపించాలని కోరుతున్నాడు.

# హెల్త్ సెక్యూరిటీ బిల్లు

మొదటిపేజీ తరువాయి..

ఎంపీలు వ్యతిరేకించారు. ప్రభుత్వం ధూమపానం చేసే వారిపై పన్ను విధి స్తుంటే.. ఢిల్లీ గాలి మాత్రం మరింత విషపూరితంగా ఉందని సిపిఐ(ఎం) ఎంపీ శివదాసన్ ఎద్దేవా చేశారు. దీనిపై ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే స్పందించారు. ఈ బిల్లుని తేవడం మంచిదే కానీ.. సెస్ రూపంలో పన్నులు ఎందుకు వసూలు చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. దీని ద్వారా పన్నుల ద్వారా ఆదాయం పెరుగుతుంది. కానీ ఈ ఆదాయం రాష్ట్రాలకు అందదు అని కేంద్రంపై ఆమె ఆరోపించారు. బిల్లు చర్చ సందర్భంగా బీడి మాత్రం 40 శాతం స్లాబ్‌లోకి వెళ్లలేదు. 28 శాతం స్లాబ్ లేనందున బీడి 18 శాతం శ్లాబ్ కిందకి వచ్చింది అని నిర్మలా సీతారామన్ అన్నారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్ బూటకం

మొదటిపేజీ తరువాయి..

వాళ్ళని పట్టుకున్నారన్నారు. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్రా పోలీసులు చంపేశారని ఆరోపిం చారు. హిడ్మా, శంకర్ల ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తు చేయాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ లేఖలో స్పష్టం చేశారు. కాగా.. గత నెలలో (నవంబర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామ రాజు జిల్లా మారేడు మిల్లి అటవీ ప్రాంతంలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో కీలక నేత హిడ్మాతో పాటు ఆయన భార్య, పలువురు అనుచరులు హతమవ్వగా, నవంబర్ 19న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శంకర్ సహా ఆరుగురు మృతి చెందారు. ఈ రెండు ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోయిస్టులు హతమయ్యారు. అలాగే ఘటనా స్థలంలో దొరికిన డైరీలోని సమాచారం ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు తనిఖీలు చేసి దాదాపు 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

# సుప్రీంలో రాహుల్ గాంధీకి ఊరట

మొదటిపేజీ తరువాయి..

చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు మే 29న కొట్టివేసింది. దీంతో ఈ ఉత్తర్వులపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఆగస్టు 4న రాహుల్ గాంధీ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. తదుపరి విచారణ తేదీ వరకు స్టే విధించింది.

# పర్యాటక కేంద్రంగా ఉమ్మడి జిల్లా

మొదటిపేజీ తరువాయి..

మాటకు కట్టుబడి ఈ రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు.. ఇవాళ ఆదిలాబాద్ లో రూ. 260.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆదిలాబాద్ లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కు పునాదిరాయి వేసుకున్నాం అని జూపల్లి వివరించారు. ఆదిలాబాద్ లో ఏయిర్ పోర్టు ఏర్పాటుకు 700 ఎకరాల భూసేకరణ కోసం సీయం ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా 61 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. రానున్న రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. చనాక– కొరాట బ్యారేజ్ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పదేండ్లలో ఒక ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేకపోయింది. చనాక –కొరాట బ్యారేజ్ పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని హామీనిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పంటనష్టం ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల పంటనష్టం ఇస్తుంది. మిగిలిన రైతులకు నివేదిక ఆధారంగా పంటనష్టం చెల్లిస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేయోచ్చో.. రెండేళ్లలో చేసి చూపించాం.. అని అన్నారు.

# బాలు విగ్రహాన్ని అడ్డుకోవడం దారుణం

మొదటిపేజీ తరువాయి..

తగదన్నారు. బీఆర్ఎస్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు. హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మారుతుందని తెలిపారు. అవినీతికి అలవాటు పడ్డ కేసీఆర్ కుటుంబం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అని ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని విమర్శించారు. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభను రవీంద్రభారతిలో నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి నేతలు నివాళులర్పించారు. రోశయ్య వర్ధంతి సందర్భంగా వి.హనుమంతరావును రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సత్కరించింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి తో వృత్తి విద్యా కోర్సుల ప్రతిభ పత్రాలు అందజేత

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 04:**

హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండలం లోని ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బ్యూటీ మరియు వెల్నెస్ మరియు మీడియా మరియు ఎంటర్టైన్మెంట్ విభాగంలో ఇంటర్నెట్ షిప్ పూర్తిచేసిన విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రతిభ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,వృత్తి విద్యా కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యతో పాటు ఈ కోర్సు పూర్తిచేసిన వారికి ప్రభుత్వం కూడా వృత్తి విద్య కోర్సులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని విద్యార్థులు విద్యతోపాటు మారుతున్న కాలానుగుణంగా తమను తాము అభివృద్ధి చేసుకుంటూ సామాజిక అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ గారు, ఏ ఎం ఓ మదన్మోహన్ ఒకేషనల్ టీచర్స్ శివకుమార్, కృష్ణవేణి మరియు పిఆర్టియు జిల్లా మండల బాధ్యులు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాత పార్థివ దేహానికి నివాళులు

పరమర్శించి అంతిమయాత్రలో

పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం గణేష్ తాత ఖమ్మం వెంకటయ్య మరణించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖమ్మం వెంక టయ్య భౌతికకాయానికి నివాళులు అర్పిం చారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశి వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు ఇచట మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రొండి రాజు వైస్ చైర్మన్ కనికర రాకేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞతలు తెలిపిన జిఎం రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన గురువారం సి.ఎం.పి.ఎఫ్ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ కే.గోవర్ధన్ మాట్లాడుతు జాప్యం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలను ఉద్యోగులకు త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ లకు సంబంధించిన లావాదేవీలను సి కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్లు తెలిపారు. బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీ.ఎం.పి.ఎఫ్ పెన్షన్ లకు సంబంధించిన క్లైములను సెటిల్ చేస్తున్నట్లు తెలిపారు. జిఎం ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతు ఈ ప్రయాస్ ద్వారా సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ లకు సంబందించి ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్.ఓ.టు జి.ఎం.జీ.ఎల్. ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక సర్పంచ్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీలకు బిగ్ షాక్

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో-నాగిరెడ్డి

పేట్ మండలం జలాల్పూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ప్రజల్లోనే కాకుండా, తమ సొంత నాయకుల్లో కూడా రోజు రోజుకు విశ్వాసం కోల్పోతూ బలహీనపడుతున్న బీఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీ నాగిరెడ్డి పేట్ మండలం జలాల్పూర్ గ్రామ బీఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీ నుంచి సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తనను ఆకట్టుకున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ప్రేరణనిచ్చాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వ ఎమ్మెల్యేతో పోల్చితే, ప్రస్తుత ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఎంతో విస్తృతంగా, ప్రజల జీవితాలను మార్చే విధంగా ఉన్నాయని ఆయన ప్రత్యేకంగా తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయి అని అన్నారు. గతంతో పోల్చుకుంటే ఎన్నడూ లేని విధంగా జలాల్పూర్ గ్రామంలో అభివృద్ధికి నాంది పలికింది. ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు వచ్చిన తర్వాతే గ్రామం నిజమైన అభివృద్ధి దిశగా అడుగులు వేసింది అని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.



## రేవంత్ రెడ్డి సర్కార్ హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ పేరుతో

# 5 లక్షల కోట్ల రూపాయల భారీ భూ కుంభకోణము







**- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**జీడిమెట్ల పారిశ్రామిక లోని పలు**

**పరిశ్రమలను సందర్శన-కార్మిక**

**సమస్యలపై కార్మికులతో, పారిశ్రామిక**

**వేత్తలతో చర్చ-అనుముల రేవంత్**

**రెడ్డి కాదు- అవినీతి అనకొండ**

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

హైదరాబాద్ నగరంలోని పారిశ్రామి కవాడల్లో ఉన్న 5 లక్షల కోట్ల రూపాయల విలువైన భూములనుహైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ పేరుతో దోచుకునే కుట్ర మీద పోరుబాట చేస్తన్నదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.గురువారం బిఆర్ఎస్ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జీడిమెట్ల పారిశ్రామిక లోని పలు పరిశ్రమలను సందర్శించారు. కేటీఆర్ తో పాటుగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ , ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి , పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా ముఖంగా సీఎం రేవంత్ రెడ్డి తీరుపై మీడియా ముఖంగా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ ఐ ఎల్ టి పి(హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ) పేరుతో 5 లక్షల కోట్ల రూపాయల భారీ భూ కుంభకోణానికి పాల్పడుతోందన్నారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలకు, పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని పరిశ్రమలు వద్దంటూ... అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నారన్నారు. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేట్ వ్యక్తుల భూములు కావు. ప్రైవేట్ వ్యక్తులకు ప్రజల కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములు. కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇవ్వడం జరిగిందని ఆరోపించారు.మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే, ప్రభుత్వం కేవలం 4,000 రూపాయలకే ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తోందని, హైదరా బాద్ నగరంలో పేదలకు ఇండ్లకు, పాఠ శాలలకు, ఆసుపత్రులకు, చివరికి స్మశానాలకు కూడా స్థలం లేదు. కానీ, ప్రైవేట్ వ్యక్తులకు 9,300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటోందని ఆరోపించారు.ఈ 9,300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని, అక్కడ కాంగ్రెస్ చెబుతున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూల్స్, ఆసుపత్రులు కట్టాలి. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కాంగ్రెస్ కట్టలేదని, ఇక్కడ ఉన్న కంపెనీలు తరలివెళ్తే,హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే ఈరోజు పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నాము. ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిగ్గుతేల్చాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నాము. ఈ అంశాన్ని ఇక్కడితో మా పార్టీ వదిలిపెట్టదు. (హిల్ట్) పాలసీ కుంభకోణం పైన త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తాము. నగరంలో కాలనీలలో ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తాము, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తాము. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతాము. ఈ పాలసీని వెనక్కి తీసుకొని, లక్షల కోట్ల విలువైన ప్రజల భూమిని కాపాడే దాకా మా పోరాటం కొనసాగుతుంది. అవసరమైతే న్యాయపోరాటం చేస్తాము. మా ప్రభుత్వం రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాము. అవసరమైతే ఇందుకోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామన్నారు.ఈరోజు రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే, అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయన్న విషయాన్ని గుర్తుంచుకోండని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంతటి భారీ కుంభకోణాన్ని, దోపిడీని చూసి తట్టుకోలేక... తెలంగాణ పట్ల ప్రేమ ఉన్న ఓ తెలంగాణ బిడ్డ మాకు సమాచారం ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీ పైన మేము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీక్ అయింది అంటూ ప్రభుత్వం బాధపడుతోంది. చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వం చేస్తున్న దోపిడీ పైన ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈరోజు మేము పర్యటిస్తున్న జీడిమెట్ల ప్రాంతంలో మార్కెట్ ధర గజానికి కనీసం లక్ష రూపాయలు ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం 4,000 రూపాయలకే పూర్తిగా భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతోందన్నారు

ఒకవైపు 170 కోట్ల రూపాయలకు ఎకరం చొప్పున భూములు అమ్మిన ప్రభుత్వం అంటూ రోజు వార్తలు రాయించుకుంటున్న సర్కార్, మరోవైపు కేవలం కోటి రూపాయలకు ఎకరం చొప్పున జీడిమెట్లలో భూమిని ఎలా అమ్ముతుంది? ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుంభకోణానికి క్షేత్రస్థాయిలో ఉన్న నిదర్శనం.

మేము గతంలో తెచ్చిన గ్రిడ్ పాలసీ ద్వారా కేవలం ఐటీ కార్యాలయాలు మాత్రమే నిర్మాణం చేసేందుకు అవకాశం ఉండేది. ఐటీ కార్యాలయాల ఏర్పాటు వలన ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ఆర్థిక కార్యకలాపాలు కూడా పెరుగుతాయి, పరోక్షంగా అనేకమందికి ఉపాధి లభిస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, మా పాలసీ ఆదర్శం అయితే... ఈ పారిశ్రామిక భూములలో ఎలాంటి కాలుష్యం లేని పరిశ్రమలకు మాత్రమే తిరిగి భూములు కేటాయించాలి. ఐటీ వంటి పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు మాత్రమే అనుమతించాలి. అంతే కానీ అప్పనంగా అపార్ట్‌మెంట్లకు, విల్లాలకు ఇస్తామంటే కుదరదన్నారు. హైదరాబాద్ నగరం నుంచి కాలుష్య కారక పరిశ్రమలను బయటకి పంపించాలన్నది అందరి ఉద్దేశం. అందుకే ఎలాంటి పొల్యూషన్ లేని అంతర్జాతీయ స్థాయి ఫార్మాసిటీని ఏర్పాటు చేశాము. దాన్ని కూడా రేవంత్ రెడ్డి తన రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకుంటున్నాడు.రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. రేవంత్ రెడ్డికి తెలిసింది కేవలం రియల్ ఎస్టేట్ దందా మాత్రమే. అందుకే అక్కడ ఫార్మాసిటీలోనూ, ఇక్కడ పారిశ్రామిక భూముల్లోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు.అనంతరం జీడిమెట్ల పారిశ్రామిక లోని పలు పరిశ్రమలను సందర్శించి కార్మిక సమస్యలపై కార్మికులతో, పారిశ్రామిక వేత్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దండేపల్లి గ్రామ సర్పంచ్ పదవి ఎవర్ని వరిస్తుందో..?

### సర్పంచ్ పదవికి నలుగురు నేతలు బరిలో

### అనుభవం పోటీ ప్రజాబలం ఎవరి పగ్గాలు?

**ఎల్కతుర్తి మండలం,నీలగిరి వార్త ప్రతినిధి**




ఎల్కతుర్తి మండలం దండేపల్లిలో సర్పంచ్ పదవి కోసం హోరాహోరీ పోటీ నెలకొంది గ్రామంలో నలుగురు ప్రధాన అభ్యర్థులు బరిలోకి దిగడంతో ఎన్నికల సమరం మరింత వేడి పుట్టిస్తోంది బరిలో ఉన్న అభ్యర్థుల్లో చదిరం వీరస్వామి రాజకీయ అనుభవం కలిగిన నేతగా నిలుస్తున్నారు ఒకసారి మాజీ సర్పంచ్ అలాగే మాజీ ఎంపీటీసీగా పనిచేయడం వీరస్వామికి ప్రధాన బలం గా కనిపిస్తోంది అలాగే గొలిపెల్లి సంపత్ రెండు సార్లు మాజీ ఉపసర్పంచ్ పదవిని చేపట్టి గ్రామస్థాయిలో మంచి పరిచయం నెరవేర్చిన పనులు ఉన్న అభ్యర్థిగా ప్రజల్లో గుర్తింపు పొందారు జాజాల మొగిలి గత ఎన్నికల్లో కేవలం నాలుగు ఓట్ల తేడాతో ఓటమిపాలైన అనుభవం ఉంది అతి స్వల్ప తేడాతో వచ్చిన దెబ్బ ఈసారి తనకి మద్దతు పెరుగుతుందని భావించే వర్గాలు ఉన్నాయి మరోవైపు కామేర లక్మన్ సాధారణ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి సామాన్య ప్రజల నుంచి సహజసిద్ధమైన మద్దతు పొందే అవకాశముండటం ఆయన పోటీలో ప్రత్యేకతగా మారింది నలుగురూ తమతమ రీతిలో ప్రచారం ముమ్మరం చేస్తుండగా గ్రామ ప్రజలు అభ్యర్థుల అనుభవం సేవలు వ్యక్తిగత బలం బలహీనతలను పరిశీలిస్తూ చర్చలు సాగిస్తున్నారు సర్పంచ్ కుర్చీ ఎవరి వైపు మొగ్గు చూపుతుందో అన్న ఆసక్తి దండేపల్లిని మొత్తం రాజకీయ వాతావరణంతో కదిలిస్తోంది

## పోలీసుల ప్రత్యేక నిఘా

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



అసాంఘిక కార్యకలాపాలతో భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించే వారి పై కఠిన చర్యలు తప్పని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సబ్ డివిజన్ లోని కన్నాల గ్రామంలో రౌడీషీటర్ల ఇండ్లను డీ.సీ.పీ భాస్కర్, బెల్లంపల్లి ఏ.సి.పి రవి కుమార్ ఆకస్మిక తనిఖీ చేసి వివరాలు ఆరా తీసిసారు. పలువురికి కౌన్సిలింగ్ ఇచ్చి మంచి సత్ప్రవర్తన దిశగా జీవించాలని సూచించారు. ఎటువంటి గొడవలు చేయవద్దని, గొడవలు చేసినట్లయితే పీ.డీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ప్రతి ఒక్కరి పై నిఘా ఏర్పాటు చేశామని ఏ చిన్న తప్పు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్థులను కట్టడి చేసేందుకు మంచిర్యాల జోన్ పోలీస్ కార్యాచరణ రూపొందించి నిఘా పెంచినట్లు తెలిపారు. ఎవరైన బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి ఏ.రవికుమార్, సి.ఐ సీ.హెచ్. హనోక్, ఎస్సై బి. రామకృష్ణ ఉన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలలో ఏమైనా సమస్యలు ఉంటే మైక్రో అబ్జర్వర్లదే బాధ్యత

- ఎన్నికలు స్వేచ్ఛయుత వాతావరణంలో నిర్వహించడంలో
- మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం
పోలింగ్ విధానాన్ని నిషితంగా పరిశీలించి
- మైక్రో అబ్జర్లకు ఇచ్చిన ఫార్మేట్ లోనే నివేదిక సమర్పించాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**నీలగిరి వార్త డిసెంబర్ 04 వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య భట్టు.వ్యయ పరిశీలకు శ్రీనివాస్.వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ఎన్నికలు స్వేచ్ఛయుత వాతావరణంలో నిర్వహించడంలో మైక్రో అబ్జర్వేర్ల పాత్ర కీలకమణి అన్నారు.మైక్రో అబ్జర్వేర్లు పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడమే కీలకమణి.అలాకాకుండా పిఓలు. ఏపీఓల విధుల్లో జోక్యం చేసుకోరాదని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘంనిబంధనల ప్రకారం జరుగుతుందా లేదా పరిశీలన చేయడం. మైక్రో అబ్జర్వేర్ల ప్రధాన బాధ్యత అని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే అబ్జర్వేర్లకు తెలియజేయాల్సిన బాధ్యత మైక్రో అబ్జర్వేర్లపై ఉంటుందని అన్నారు. మైక్రో అబ్జర్వేర్లు పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తూ ఎలాంటితప్పిదాలు ఉల్లంఘనలు జరిగిన ఎన్నికల పరిశీలకుల దృష్టికి తీసుకపోవాలనిఅన్నారు.పోలింగ్ విధానాన్ని నిషితంగా పరిశీలించి మైక్రో అబ్జర్లకు ఇచ్చిన ఫార్మేట్ లోనే నివేదిక సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా పోలింగ్ రోజున ఉదయం 6:00 కల్లా మైక్రో అబ్జర్వేర్లు నిర్దేశించిన పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు.మైక్రో అబ్జర్వేర్లు తమ ఫిల్ చేయాల్సిన చెక్ లిస్ట్ ను చాలా జాగ్రత్తగా పూర్తి




చేయాలని సూచించారు.మైక్రో అబ్జర్వేర్ పరిధిలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఉంటే అన్ని చెక్ లిస్టులు సమర్పించాల్సి ఉంటుందని తెలియజేసారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య భట్టు. ప్రసంగిస్తు పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో మైక్రో అబ్జర్వేర్లు ఎన్నికల కమిషన్ తరఫున కళ్ళు.చెవుల లాగా పని చేయాలని సూచించారు. స్వేచ్ఛ యుత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మైక్రో అబ్జర్వేర్లు పాత్ర కీలకమని పరిశీలకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,శిక్షణ కు ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య భట్టి, వ్యయపరిశీలకులు శ్రీనివాస్,జిల్లా జెడ్పీసీఈఓ ఇంచార్జ్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య.లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ కుమార్. ట్రైనర్ శ్రీనివాసులు,జడ్పీ డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్,వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్,వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి ఏపీఆర్వో సుభాష్. తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే సర్పంచ్ లు ఊరికో గ్రంథాలయం నెలకొల్పాలి జ్ఞాన తెలంగాణ నిర్మించాలి అనుముల శ్రీనివాస్,చైర్మన్ ,విపంచి ఫౌండేషన్

**హైదరాబాద్ నీలగిరి వార్త (డిసెంబరు 4):**



తెలంగాణ వ్యాప్తంగా జరగబోతున్న స్టానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు గ్రామాల్లోని యువతి,యువకుల కోసం ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని,ఓటర్లను మద్యం మత్తులో ముంచకుండా విజ్ఞానాన్ని పంచే పుస్తకాలను పంచాలని , యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా గంజాయి రహిత గ్రామంగా తీర్చి దిద్దాలని ,మద్యపాన నియంత్రణ చేయాలని ,స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగాల కల్పనలో చొరవ , కాలుష్య నియంత్రణ కు ప్రణాళికతో కూడిన చర్యలు మరియు ప్రజా సంక్షేమం కోసం గ్రామాల్లో ఉన్న కోతుల బెడదకు తగిన చర్యలు తీసుకుంటామని తమ మేనిఫెస్టోలో రూపొందించాలని, విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ సూచించారు.కాబోయే సర్పంచ్ లు తమ గ్రామాల్లో గ్రంథాలయం ఏర్పాటుకు ముందుకు వస్తే విపంచి ఫౌండేషన్ బృందం ద్వారా పుస్తకాలు, ఫర్నీచర్ అందిస్తామని ఉరికో గ్రంథాలయం ఏర్పాటు చేస్తే జ్ఞాన తెలంగాణ నిర్మితమవుతుందని, 'వట్టికోట' కల సాకారమవుతుందని ,ఆసక్తి గలవారు 9010324446 నెంబర్ ను సంప్రదించాలని అన్నారు.

# సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

డిసెంబర్ 7 నుండి 9 తేదీలలో మెదక్ లో జరిగే సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ ఆఫీస్ ప్రగతి నగర్ లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు తీసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ముఖ్యంగా కార్మికులకు ప్రమాదమైన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. యాజమాన్యాలు కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరు మారాలని పనిగంటలు తగ్గించాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి కార్మికునికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు కనీస భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు,ఈ రాష్ట్ర మహాసభల్లో కార్మికులు,శ్రామికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి నిరంతరం పోరాట మార్గాలను రూపొందించుకోవడం జరుగుతుంది, ఇప్పటివరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులను కార్మికులను అందర్నీ నూతనంగా ఏర్పడిన జిహెచ్ఎంసి కార్మికులుగా ఉద్యోగులుగా పరిగణించాలని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయొద్దని తెలియజేశారు. జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం ఉద్యోగులకు కార్మికులకు జీతభత్యాలు చెల్లించాలని అన్నారు రాబోయే రోజుల్లో బాచుపల్లి మండలంలో కార్మికులు కర్షకులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘటితంగా పోరాటాలు నిర్మిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చెన్నయ్య, లింగమ్మ, నాగలక్ష్మి, లక్ష్మి, బాలస్వామి, నరసింహ, మదిలేటి, నాగ శేషు, మనీ, లక్ష్మి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులను మరిచిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం

- వికలాంగులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన సీఎం
- వికలాంగుల జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్
- అధికారికంగా జరుపుకోవాల్సిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని
- తెలంగాణ కాంగ్రెస్ ఈ ప్రభుత్వం మర్చిపోయింది

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



ముఖ్యమంత్రికి సోయి లేదు, మంత్రులకు సోయి లేదు.. కనీసం అధికారులు కూడా పట్టించుకోవడం లేదుతెలంగాణ రాకముందు , దివ్యాంగుల పెన్షన్ రూ.500.. కేసీఆర్ సీఎం అయ్యాక వారి ఇబ్బందులు చూసి పెన్షన్ రూ.4000 వరకు చేశారు కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దివ్యాంగులకు ఉచితంగా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామన్నారు, బస్సులో ఉచిత ప్రయాణం అన్నారు, వివాహము అయిన కుటుంబాలకు అంత్యోదయ రేషన్ కార్డ్ మంజూరు చేస్తా అన్నారు, పెన్షన్ రూ.4000ను రూ. 6000 చేస్తామని చెప్పారు.. అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం మానేశారు – కాబట్టి రాష్ట్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతిభవంతుల సంఘాలకు నా మనవి తెలంగాణ రాష్ట్రంలో మన ఓటు బ్యాంకు చాలా పెద్దది మనము తలుచుకుంటే రాజ్యాంగంలో పొందపరచిన రిజర్వేషన్స్ మనము సాధించుకోవడం కొరకు ఎన్నో పోరాటాలు చేస్తూనే ఉన్నాము కాబట్టి గల్లీ నుంచి ఢిల్లీ దాకా మన రిజర్వేషన్ల హక్కులను పొందే విధంగా. వారి కుటుంబ సభ్యులకు, నాయకులకు ప్రతి ఒక్క దివ్యాంగ సోదర సోదరీమణులందరికీ పేరుపేరునా నా యొక్క విన్నపం ఇకనైనా కళ్ళు తెరవండి.

# మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించండి

- గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి చూస్తాను
- మీ మర్పల్లి యాదగిరి సర్పంచ్ అభ్యర్థి పులుమామిడి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
**నవాబుపేట మండలం**

నేను మర్పల్లి యాదగిరి తండ్రి జంగయ్య. పులిమామిడి గ్రామ నివాసిని మన... పులుమామిడి గ్రామ ప్రజలందరికి నాహృదయపూర్వక నమస్కారం–పులు మామిడి గ్రామా అభివృద్ధి కోరకై గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేస్తున్న భ్యర్థిగా మర్పల్లి యాదగిరి అనే నేను మీ ముందుకు వస్తున్నాను. మీ అమూల్యమైన ఓటుతో ఈసారి మన గ్రామానికి మీకు సేవ చేసే అవకాశాన్ని ఇవ్వగలరని కోరుతున్నాను.. గ్రామంలో ఉన్న యువకులందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు గ్రామ అభివృద్ధి కొరకు నా వంతు కర్తవ్యం గా భావించి చేసిన హామీలు నెరవేర్చుటకు ప్రాధాన్య ఐదేళ్ల కాలంలో ఈ క్రింది అభివృద్ధి పనులు హామీలు అమలు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను1. విద్యార్థులు, నిరుద్యోగులు చదువుకోడానికి పోటీ పరీక్షల సాధనకు గ్రంథాలయం లైబ్రరీ ఏర్పాటు2. ప్లే –గ్రౌండ్ గ్రామ యువతకు క్రీడా అవకాశాలు పెంపొందించడానికి క్రీడా మైదానం ఏర్పాటు3. పులుమామిడి నుండి నవపేట్ మెయిన్ రోడ్డు వరకు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయడం.4. పులుమామిడి నుండి చిట్టి గడ్డ రైల్వే స్టేషన్ వరకు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయడం.5. గ్రామంలో అన్ని వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం

**గ్రామంలో అవసరమైన ప్రధాన అభివృద్ధి పనులు**

6.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఆరోగ్యకరమైన వాతావరణం కోసం శాశ్వత పరిష్కారం7. మన గ్రామానికి రెండు ఆర్టీసీ బస్సులు గ్రామ ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపరచడానికి కృషి చేస్తాను8. సరిపడా నల్లా నీటి సరఫరా ప్రతి ఇంటికి నిరంతర స్వచ్ఛమైన తాగునీరు9. సీసీ రోడ్లు లైటింగ్ ప్రతి వీధిలో రోడ్లు, సోలార్/ఎల్ఈడి స్ట్రీట్ లైట్లు
10. డంప్‌యార్డ్ గ్రామ స్వచ్ఛత కోసం ప్రతిరోజు మానిటరింగ్ 11.అంగన్‌వాడీ హెల్త్ సెంటర్ అప్‌గ్రేడ్ చిన్నారుల పోషణ, గ్రామస్తుల ఆరోగ్యానికి చొరవ తీసుకుం టాను12. గ్రామం నాలుగు వైపులా పశువులు త్రాగడానికి తాగునీటి కుండీలు / వాటర్ ట్రఫ్‌లు ఏర్పాటు పశువుల సంరక్షణకు, రైతులకు పెద్ద సహాయం.
13. ప్రత్యేకంగా పాఠశాల విద్యార్థులకు వారి చదువుకు సంబంధించిన సమస్య ఏదైనా ఉంటే పాఠశాలలో పై అధికారులతో చర్చించి చదువు పట్ల అభివృద్ధికై తోడ్పాటు చేస్తాను ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట టూషన్ కు ఏర్పాటు చేస్తాను 14. గ్రామ ప్రజలందరికీ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయిస్తాను15. మండలంలోనే మన గ్రామం ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తాను.16. గ్రామంలో ఉన్న చిన్న పిల్లలకు ఆట పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు యువకులకు టోర్నమెంట్ గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి వరకు గ్రామ అభివృద్ధిలో భాగంగా నిర్వహించే కృషి చేస్తాను.



**గ్రామంలో ఉన్న పెద్దలు యువతి యువకులు, మహిళా సంఘాల వారు అందరూ మీ అమూల్యమైన ఓటును మీ హక్కుగా భావించి నన్ను ఆశీర్వదించగలరని ప్రార్థన**

# కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రపంచ ప్రతిభావంతుల దినోత్సవం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ప్రపంచ ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ విప్ శ్రీ కెపి వివేకానంద గౌడ్ వారి సహకారంతో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ గాజులరామారం ఉప కమిషనర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ప్రతినిధులు మల్లారెడ్డి గారు, గుబ్బల లక్ష్మీనారాయణ, భ్రమరాంబ , బీస్ వెంకటేష్ గౌడ్ , అశోక్ చారి , నరేందర్ రెడ్డి, ఏసుబాబు , బాల్ రెడ్డి , జిలాని ,రాములు గారు శేఖర్, మరియు ఈ కార్యక్రమంలో,మదన్ గారు వి ఐ పి వెంకట రెడ్డి,పారిశ్రామికవేత్తలు రాజశేఖర్ రెడ్డి , రామిరెడ్డి ,వేణు మరియు భరతనాట్యం మాస్టర్ యామిని ఓరుగంటి ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్ట్ ఏడుకొండలు , జాయిన్ కెమెరామెన్ సాయి కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్కిల్ల సీఈఓ లు వారి సిబ్బంది అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.



# సాధారణ పరిశీలకులు, కలెక్టర్ సమక్షంలో - జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీమతి బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల సమక్షంలో గురువారం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వీ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని వరంగల్, నర్సంపేట రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని మొదటి విడతలో గల 91 గ్రామ పంచాయతీల సర్పంచ్, 800 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు.ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీపీఓ కల్పన, తదితరులు పాల్గొన్నారు.



# నందిని విక్రమార్క జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఏదునూరి శ్రీను

- క్యాంపు కార్యాలయంలో శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన - వైరా కాంగ్రెస్ పార్టీ 3 వ డివిజన్ ఉపాధ్యక్షులు

**నీలగిరి వార్త వైరా:**

4/12/2025 గురువారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన సందర్భంగా మధిర క్యాంప్ కార్యాలయంలోవైరా కాంగ్రెస్ పార్టీ 3 వ డివిజన్ ఉపాధ్యక్షులు, ఎదునూరు శ్రీను. మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు. తెలియజేశారు.అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దిష్టి పై తెలంగాణ నాయకుల దాష్టిణికం ఆపాలి

దువ్వ నవీన్, ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి

**నల్గొండ/ డిసెంబర్ 3/ నీలగిరి వార్త**



ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏదో సందర్భంలో అన్న దిష్టి అనే పదాన్ని పట్టుకొని కొందరు తెలంగాణ నాయకులు కేవలం వారి స్వార్ధపూరిత రాజకీయ కుట్రలో భాగంగా అనుచిత వ్యాఖ్యలుగా చిత్రికరించి రాజకీయంగా లాభం పొందాలని చూస్తున్నారని ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ పత్రికా సమావేశంలో తెలియజేసారు.అంతే కాకుండా పవన్ కళ్యాణ్ పై తెలంగాణ నాయకులు చేస్తున్న ముకుమ్మడి దాడిని ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### తెలంగాణ బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలలో యాదవ సామాజిక వర్గానికి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదవ బీసీ సామాజిక వర్గానికి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గెలుపు తెలంగాణ రాష్ట్రంలో నూతన అధ్యాయానికి మార్గమని రామచంద్ర యాదవ్ సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక జనాభా కలిగిన బీసీల్లోని యాదవులకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. అంతేకాక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే బీసీలు యాదవులు కాంగ్రెస్ వైపు మద్దతు ఉంటుందని విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. యాదవులను బీసీలను విస్మరించిన పార్టీలకు గతంలో ఎలాంటి గుణపాఠం చెప్పారో అందరికీ తెలిసిన ఈ విషయాన్ని ప్రస్తుత అధికార పార్టీ నాయకులు మర్చిపోవద్దని హితవు పలికారు. యాదవుల ముద్దుబిడ్డ కనిపిస్తున్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు తప్పకుండా రేవంత్ రెడ్డి సముచిత స్థానం కల్పించేలా మంత్రివర్గంలో అవకాశం ఇస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# మియాపూర్‌లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ పాల్గొన్న ప్రముఖులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్‌లో రాచమల్ల ఓం ప్రకాశ్ గౌడ్ అద్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం కు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు యలమంచి ఉదయ్ కిరణ్ టీం సభ్యులు పాల్గొని స్వామివారి దివ్య ఆశీర్వాదాలు పొందారు. భక్తజనుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమ ప్రాంగణంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆధ్యాత్మిక వాతావరణం మరింత వైభవోపేతంగా మారింది. భక్తి, శ్రద్ధ, సేవ భావనలతో కార్యక్రమం శ్రద్ధగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ , టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, యలమంచి ఉదయ్ కిరణ్ అలాగే బాలకృష్ణ , నాగుల్ పటేల్ , రాచమల్ల కృష్ణ పటేల్ , వీరేందర్ గౌడ్ , రాచమల్ల భాస్కర్ గౌడ్ , రామకృష్ణ గౌడ్ , తాంద్ర రాంచందర్ గౌడ్ , గోపాల్ , గోకినేపల్లి రమేష్, కామినేని వాసు తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా నిలిపారు. కార్యక్రమం సమగ్రంగా, శ్రద్ధగా నిర్వహించబడటం పట్ల భక్తజనులు ఆనందం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మికత, సమాజ సేవ, సమన్వయం విలువలను ప్రతిబింబించిన ఈ వేడుక మియాపూర్ ప్రాంతంలో ప్రత్యేకంగా నిలిచింది.



# జిహెచ్‌ఎంసి విలీన ఉత్తర్వులపై అయోమయం

### దమ్మాయిగూడ ప్రజలు ఆందోళనలో

**దమ్మాయిగూడ నీలగిరి వార్త ప్రతినిధి**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసి) పరిధిని విస్తరిస్తూ, ఔటర్ రింగ్ రోడ్ (ఓ ఆర్ ఆర్) చుట్టుపక్కల ఉన్న పలు మున్సిపాలిటీలను విలీనం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం పట్ల దమ్మాయిగూడ నివాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దమ్మాయిగూడకు తూర్పు వైపు ఉన్న నాగారం ప్రాంతం, పశ్చిమ దిశలో ఉన్న జవహర్ నగర్ మున్సిపాలిటీలు సికింద్రాబాద్ జోన్ (కాప్రా సర్కిల్) పరిధిలోకి వస్తున్న నేపథ్యంలో, మధ్యలో ఉన్న దమ్మాయిగూడ మాత్రమే ఎల్.బి. నగర్ జోన్ (ఉప్పల్ సర్కిల్) పరిధిలోకి ఎందుకు కేటాయించారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. "భౌగోళికంగా ఒకే ప్రాంతంలో ఉన్న మా గ్రామాన్ని వేరే జోన్‌లో ఎందుకు పెట్టారు? ఇది పరిపాలనా అసౌకర్యం కలిగిస్తుంది. స్థానిక సమస్యల పరిష్కారం కూడా కష్టమవుతుంది" అని దమ్మాయిగూడ నివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విలీనం వల్ల రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, ఆస్తి పన్ను వసూళ్లు, లైసెన్స్‌లు వంటి సేవలు ఏ జోన్ ద్వారా అందుతాయో స్పష్టత లేకపోవడం మరింత గందరగోళాన్ని సృష్టిస్తోంది. దమ్మాయిగూడను కూడా సికింద్రాబాద్ జోన్‌లోనే కొనసాగించాలని, లేదా భౌగోళిక సమతూకం పాటిస్తూ సరైన జోన్‌లో చేర్చాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ విషయంపై జిహెచ్‌ఎంసి అధికారులు త్వరలోనే స్పష్టమైన వివరణ ఇవ్వాలని నివాసులు డిమాండ్ చేస్తున్నారు.

# కుత్బుల్లాపూర్ లో కేటీఆర్ పర్యటనలో అపశృతి

### - విడియో తీస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిన

### - ఆజ్ తక్ చానెల్ కెమెరామెన్ దామోదర్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో గురువారం రోజున జరిగిన కేటీఆర్ పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. కేటీఆర్ పర్యటనలో విడియో తీస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిన ఆజ్ తక్ చానెల్ కెమెరామెన్ దామోదర్. ఈ సంఘటన ను వెంటనే స్పందించి పోలీసులు స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ దామోదర్ మృతి. మృతదేహం గాంధీ మార్చురికి తరలింపు.

# అయ్యప్ప పడిపూజతో మార్మోగిరా తాండూర్





### - ఘనంగా పట్నం రినిష్ రెడ్డి అయ్యప్ప స్వామి మహా పడిపూజ - హాజరైన ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి దంపతులు

### స్వామియే శరణం అయ్యప్పా... స్వామి శరణం..అంటూ

**తాండూరు,డిసెంబర్4 నీలగిరివార్త :**

అయ్యప్ప స్వామి నామస్మరణతో తాండూర్ మార్మోగింది. తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పట్నం సునీత రెడ్డిల కుమారుడు పట్నం రినీష్ రెడ్డి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అధ్యంతం భక్తిశ్రద్ధలతో సాగింది. గురువారం తాండూర్ లోని శ్రీశ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సాగిన మహా పడిపూజ లో నియోజకవర్గంలోని తాండూర్, పెద్దేముల్, యాలాల్, బషీరాబాద్ తో పాటు పక్కనే ఉన్న కొడంగల్, వికారాబాద్ నియోజకవర్గాలకు చెందిన అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి, సునీతారెడ్డి దంపతులతో పాటు అన్నదాత రినీష్ రెడ్డి అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి హారతులు ఇచ్చారు. అయ్యప్ప మాలాలంకరణ లో ఉన్న స్వాములు, భజన మండలి భక్తులు పాటలు, భజనలతో అయ్యప్పను కీర్తించారు. పల్లకి సేవ నిర్వహించారు. అయ్యప్ప భక్తులకు తాంబూలాలు అందించారు. మహేందర్ రెడ్డి, సునీతారెడ్డి దంపతులకు లతోపాటు పట్నం రినీస్ రెడ్డి లు అయ్యప్ప భక్తులకు స్వయంగా భిక్షను వడ్డించారు. ఈ కార్యక్రమం లో కరణం పురుషోత్తం రావు, వికారాబాద్ డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్, మాజీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రాజు గౌడ్, మాజీ జడ్పి టిసిలు మల్కూడ్ రాకేష్ ముదిరాజ్ , రవి గౌడ్ , సిద్రాల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కోయిర్ శ్రీనివాస్ యాదవ్, జీవన్గి మాణిక్ రెడ్డి, డిసిసి బి మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, చేవెళ్ల సీనియర్ నేత పల్గుట్ట జనార్ధన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్లు విశ్వనాథ్ గౌడ్, స్వప్న పరిమళ్, కౌన్సిలర్లు శోభారాణి, పరిమళ, అనురాధ, పుల్ల నర్మదా దేవి,సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, శ్రీనివాసచారి, బసిరెడ్డి, పగిడాల మల్లారెడ్డి, శివకుమార్,బషీరాబాద్ సహకార సంఘం చైర్మన్ వెంకటరామిరెడ్డి, గడ్డిల రవీందర్, భగవాన్, బిర్కిట్ రఘు, సిద్దు, రహిల్ మిర్జా, పొన్నాల సాయిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్లు విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలి

### జిల్లా సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



గురువారం ఐ.డి.ఓ.సి సమావేశ హాలు నందు ఏర్పాటు చేసిన మైక్రో అబ్జర్వరు లు పోలింగ్ రోజున చేపట్టే విధివిధానాల శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు యాస్మిన్ బాష జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లా లో 594 గ్రామా పంచయతిలకు గాను 98 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరుగుతుందని ,ఎన్నికల నిర్వహణ మొత్తానికి కండ్లు, చెవులు మైక్రోఅబ్జర్వర్లేనని , ఎన్నికల నియమావళి ని అనుసరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. వికారాబాద్, తాండూర్, కోడంగల్ , పరిగి నియోజకవర్గాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్ల విధులు కీలకమని అన్నారు. తప్పక చెక్ లిస్ట్ ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ల పోలింగ్ రోజున పోలింగ్ బూత్ లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమించడం జరుగుతుందని, వెబ్ క్యాస్టింగ్ ,పోలింగ్ బూత్ లో ప్రిసైడింగ్ అధికారికరెక్ట్ గా చేస్తున్నారా లేదా వారు చేసే ప్రతి అంశాన్ని పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ నిర్వహణ పరిశీలన చేయాలని సూచించారు. ఎంత మంది పోలింగ్ ఏజెంట్లు హాజరు అయినది లేనిది తప్పక చూడాలని అన్నారు. ముఖ్యంగా బ్యాలట్ బాక్సు ఖాళీ గా ఉన్నాయా లేదా చెక్ చేయాలనీ, సీలింగ్ చేస్తున్నారా, లేదా చెక్ చేసుకోవాలని,పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు పరిశీలన చేయాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ల లు పోలింగ్ ముగిసిన అనంతరం సాధారణ పరిశీలకులకు రిపోర్ట్ లు సబ్మిట్ చేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ లో ప్రశాంతంగా నిబద్ధతతో పనిచేయాలని పరిశీలనకు ప్రాధాన్యత ఉండాలని, విధుల పట్ల ఎలాంటి పొరపాట్లు జరుగకుండా విధులు నిర్వహించాలనిమైక్రో అబ్జర్వర్లు కు ఆదేశించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్లు చేయాల్సిన విది విధానాలు మాస్టర్ ట్రైనర్స్ రామ్ రెడ్డి, కృష్ణా రెడ్డి పని చేయు విధానం గురించి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధి కారి జయసుధ, డి ఆర్ డి ఓ శ్రీనివాస్. ఎల్ డి ఎం యాదగిరి, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, మైక్రో అబ్జర్వర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్పేట్ లో మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణాన్ని నిలిపివేయాలని శాంతియుత నిరసన

### ప్లాంట్ నిర్మాణాన్ని ఆపాలని గత కొద్ది రోజులుగా కాంగ్రెస్- సీనియర్ నాయకుడు దండెం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళనలు

**హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 4):**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ కేంద్రం లో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దండెం రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో స్థానికులు ప్లాంట్ ఎదుట శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. జనావాసాల మధ్య ప్లాంట్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గత కొద్ది రోజులుగా దండెం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాలనీల వాసులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం ప్లాంట్ ఎదుట శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దండెం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ ప్లాంట్ నిర్మాణం వల్ల అంబికా నగర్ స్వగృహ కాలనీ, పోలీస్ కాలనీతో పాటు దాదాపు 10 కాలనీల వరకు భూగర్భ జలాలు కలుషితమై ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే అవకాశం ఉందని దండెం రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. శుద్ధి కేంద్రం నివాస ప్రాంతాలకు చాలా దగ్గరగా ఉందని, దీని కారణంగా దురాస్తన, ఆరోగ్య సమస్యలు మరియు భూగర్భ జలాల కాలుష్యం తప్పవని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శుద్ధి కేంద్రం నిర్మాణ పనులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. శుద్ధి కేంద్రాన్ని మరో ప్రత్యామ్నాయ స్థలానికి తరలించేంత వరకు ఆందోళనలు విరమించేది లేదని దండెం రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం స్థానికులు మాకు శుద్ధి కేంద్రం వద్దు..నివాస ప్రాంతాల మధ్య ఎస్టీపి నిర్మాణాన్ని ఆపండి.. అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సిద్దంకి కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దండెం రాంరెడ్డి, పలువురు నాయకులు, మహిళలు, వృద్ధులు, యువకులు, స్థానిక కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యస్వామి రచించిన శ్రీ ధర్మశాస్తా తంత్రం పుస్తకావిష్కరణ

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సూరారం కాలని శ్రీ సంతోష్ నగర్ లోని శ్రీ నిఖిల సాయి మైత్రేయ మధుసూదన సరస్వతి పీఠంలో గురువారం దత్త జయంతి పురస్కరించుకొని పూజ్యు గురుదేవులు కీ? శే? శ్రీ స్వామి మధుసూదన సరస్వతి వారి అనుగ్రహ ఆశీస్సులతో సుబ్రహ్మణ్యం స్వామి చే నూతనంగా రచించబడిన శ్రీ ధర్మశాస్తా తంత్రం పుస్తకాన్ని రచయిత మాతృమూర్తి భాగ్యలక్ష్మి చేతులమీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణ మోహన్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలదారులకు మరియు గురు స్వాములకు చాలావరకు అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర తెలియకపోవడం వాస్తవమని, సినిమాలలో చూపించిన కథలనే వాస్తవాలుగా భక్తులు పరిగణించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలో సుబ్రహ్మణ్యస్వామి ఎన్నో సంవత్సరాలు అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర పై పరిశోధనలు జరిపి ఎంతో సమాచారాన్ని సేకరించి శ్రీ ధర్మశాస్త్ర తంత్రం పేరుతో పుస్తకరూపంలో అయ్యప్ప స్వామి జన్మ రహస్యాన్ని భక్తులకు అందజేయడం మహా దానమని పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని ప్రతి సన్నిధానంలో అయ్యప్ప స్వామి భక్తుడు మాల ధారణ సమయంలో తప్పక పారాయణం చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షులు చక్రధారి శ్రీరామ శర్మ, గడ్డం రాంబాబులు మాట్లాడుతూ అందరికీ సరస్వతి కటాక్షం ఉండదని అది కేవలం కొందరికి మాత్రమే ఉంటుందని అది సుబ్రహ్మణ్యస్వామికి పుష్కలంగా ఉందని అందుకే ఆ మాత కృపతో అద్భుతమైనటువంటి రచనలు వారి నుండి సమాజానికి అందుతున్నాయని అన్నారు. పుస్తక రచయిత సుబ్రహ్మణ్య స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర సేకరించడానికి తానెంతో కాలం కృషి చేశానని, కేరళలో పలు ప్రాంతాలు పర్యటించి సమాచారం సేకరించినట్టు తెలిపారు, ఆ కృషి ఫలితమే ఈనాడు పుస్తకావిష్కరణ జరిగిందని అన్నారు, భవిష్యత్తులో అయ్యప్ప స్వామికి సంబంధించిన మరింత సమాచారాన్ని భక్తులకు చేరవేసే ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజను నిర్వహించారు. ఇందులో సాంభశివరావు గురు స్వామి ఆధ్వర్యంలో జ్యోతి స్వరూప భజన మండలి వారు ఆలపించిన భక్తిగీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన బిక్షలో అయ్యప్ప స్వాములు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు శంకర్, గణేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉపేందర్, ప్రభాకర్, చంద్రశేఖర్, గడ్డం గోవర్ధన్, కుటుంబ సభ్యులు భాగ్యలక్ష్మి, నర్సింహమూర్తి, సూర్యకళ, సూర్య సుందరి, సాయిపుష్కల, విశ్వశ్రీ నాగేంద్రశర్మ, వెంకటరమణ, కుమార్ స్థానికులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల ఎస్సై, సురేష్ రెడ్డి కోదాడ రూరల్ సీ.ఐ. ప్రతాప లింగం ను ఉద్యోగం నుండి తొలగించాలి

- మునగాల మండల కమిటీ ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన
- బోడ సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్రఉపాధ్యక్షులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 4**

మునగాల మండల కేంద్రంలో డా.బి. ఆర్ అంబేద్కర్ డా. బాబు జగజీవన్ రామ్ విగ్రహాల ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యంలో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ ఎంఎస్పీ రాష్ట్ర నాయ కులు యర్ర వీరాస్వామి మాదిగ గార్లు మాట్లాడుతూ...కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ ను చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మరియు కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం గారు ఏ ఫిర్యాదు లేకుండా అకారణంగా అదుపులో తీసుకొని చట్ట విరుద్ధంగా ఐదు రోజులపాటు పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు గురిచేసి అతని చావుకు కారణమయ్యారు. కనుక చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సిఐ గార్ల మీద హత్య కేసు మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని విధుల నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని మేము ప్రభు త్వాన్ని కోరుతున్నాము అలాగే ఈ ఘట నపై సమగ్ర విచారణ జరిపించి కుటుం బానికి న్యాయం చేయాలి...మాదిగ సామా జిక వర్గానికి చెందిన కర్ల రాజేష్ ని చిత్ర హింసలకు గురి చేసిన చిలుకూరు మండల ఎస్ఐ. సురేష్ రెడ్డి కోదాడ రూరల్ సీఐ ప్రతాప లింగంలను ఉద్యోగం నుండి రిమ్ చేయాలి అలాగే కర్ల రాజేష్ హత్య వెనుక ఉన్న నిందింతులను అరెస్టు చేయకుండా కాపాడే ప్రయత్నం చేస్తే కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేస్తాం నిందింతులకు శిక్షపడే వరకు మరియు కర్ల రాజేష్ కుంటుంబానికి న్యాయం జరిగే వరకు పద్మశ్రీ మందకృష్ణమాదిగ, నాయకత్వంలో పోరాటాన్ని కొనసాగిస్తాం ఈకార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, ఎం.ఎస్.పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ, ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ నాయకులు సీనియర్ నాయకులు లంజపల్లి శ్రీను మాదిగ, లంజపల్లి వెంకటేశ్వర్లు, మోలుగూరి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మల్లయ్య, వీరబాబు, అర్జున్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు సైదులు వెంకటేశ్వర్లు, సాయి, వెంకన్న శ్రీను చీటికల వెంకటేశ్వర్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు.





# బియన్ ఆర్ కాలనీ లో పార్కు వద్దు అంగన్వాడి ముద్దు

- వాటర్ ట్యాంక్ స్థలంలో అంగన్వాడి సెంటర్ నిర్మించాలి
- చిన్నారులకు ప్రీస్కూల్ ముఖ్యం పార్క్ ముఖ్యం కాదు
- బిఆర్ఎస్ పార్టీ బిఎన్ఆర్ కాలనీ ఖాదర్ బాబా

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ మున్సిపాలిటీగా ఏర్పడి అనేక సంవత్సరాలు అవుతున్నప్పటికీ 19 వ వార్డు బి ఎన్ ఆర్ కాలనీలో కనీసం అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమని బి ఆర్ ఎస్ పార్టీ బిఎన్ఆర్ కాలనీ వార్డు అధ్యక్షుడు ఖాదర్ బాబా అన్నారు. ఇదే వార్డులో పాత వాటర్ ట్యాంక్ ను తొలగించి ప్రభుత్వ స్థలంలో మునిసిపల్ అధికారులు పార్కు నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తుండడంతో ఆయన పై విషయాన్ని గురువారం మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ కు వినతి పత్రాన్ని అందించి మాట్లాడుతూ తమ కాలనీలో మొట్టమొదటగా అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఇక్కడ ఉన్నటువంటి చిన్నారులు ప్రీ స్కూలుకు వెళ్లే పరిస్థితి లేదని బాలింతలు గర్భిణీలకు పౌష్టికాహారం వేరే వార్డులోకి వెళ్లి తీసుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. కనుక పార్కు ఆలోచన రద్దు చేసుకొని అదే స్థలంలో అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.

# మర్రిచెట్టు తాండ సర్పంచ్ గా ఏకగ్రీవం చేసిన తండా పెద్దలకు కృతజ్ఞతలు

**దేవరకొండ నీలగిరి వార్త**

మర్రిచెట్టు తండా గ్రామపంచాయతీ పెద్దలకు నాయకులకు యువకులకు, మహిళా మణులందరికీ గ్రామ ప్రజల యొక్క పేరు పేరున నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు జై లాల్ నాయక్ తెలిపారు.నన్ను ఆదరించి అభిమానించి గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో నన్ను గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను ఐదు సంవత్సరాలు పూర్తిగా నాశక్తుల సేవలను అందిస్తాను మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదు సంవత్సరాలు మీయొక్క సహకారంతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని మాటిస్తూ మీ అందరికీ ధన్యవాదములు నా ఏకగ్రీయ సర్పంచ్ ఎన్నికకు సహకరించిన తండా మాజీ సర్పంచ్ ని నేనావత్ శ్రీను నాయక్,మాజీ ఉపసర్పంచ్ చిన్న నాయక్, గ్రామ పెద్ద నాయక్ శివ నాయక్,నా దైవ సామానులైన నేనావత్ కిషన్ బావొజీ గారు,బిచ్య, పాండు, నార్య, లక్య, బిక్య, తావున, సుఖ్య,దేశ్య, లచ్య, రమేష్, గ్రామ పెద్దలందరికీ హృదయపూర్వక ధన్యవాదములు



# కారులో బాలుడిని వదిలి వెళ్లిన తల్లి

- పోలీస్ స్టేషన్కు చేరిన బాలుడు
- ఐసిడిఎస్ అధికారుల సంరక్షణలో బాలుడు - తల్లిని గుర్తించిన పోలీసులు ఐసిడిఎస్ అధికారులు
- తన వ్యక్తిగత కారణాలతో బాలుడిని వదిలించుకుందామని తెలిపిన తల్లి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో నాటకీయ పరిణామా మధ్య బాలుడిని వదిలేసిన తల్లి మళ్ళీ బాలుడి వద్దకే చేరడంతో కథ సుఖాంతం అయింది. పోలీస్,ఐసిడిఎస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో స్థానిక హనుమాన్ నగర్ వద్ద అటవీ శాఖ అధికారులు టీ తాగడానికి వారి వాహనాన్ని నిలిపిన కొద్దిసేపటికి వాహనంలో బాలుడిని చూసి అధికారులు ఒక్కసారిగా కంగుతిన్నారు. సమీప వారిని అడగగా బాలుడు ఎవరికి సంబంధించిన వాడు కాకపోవడంతో అటవీశాఖ అధికారులు వెంటనే ఐసిడిఎస్ పోలీసు వారికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు బాలుడిని పోలీస్ స్టేషన్కు ఐసిడిఎస్ వారి సహకారంతో తీసుకెళ్లగా పోలీస్ స్టేషన్ తీసుకెళ్లిన కొద్దిసేపటికి బాలుడిని వదిలేసిన తల్లి పోలీస్ స్టేషన్ కి వచ్చింది. ఈ విషయమై ఆమెను ప్రశ్నిం చగా తనది నల్గొండ జిల్లా తిప్పర్తి మం డలం రాయపాక గ్రామానికి చెందిన మం దారపు దుర్గాభవాని తండ్రి వీరయ్య అని తెలిపింది. అంతేకాకుండా సూర్యాపేట జిల్లా సోలిపేట్ గ్రామానికి చెందిన చెరుకు సంతోష్ అనే వ్యక్తితో గత రెండు సంవ త్సరాల క్రితమే వివాహం జరిగింది. వివా హం జరిగిన కొంతకాలానికి బాబు జన్మిం చడంతో గత మూడు నెలల క్రితమే వారి అత్తగారింట్లో పురుడు కార్యక్రమాన్ని నిర్వ హించిన అనంతరం తన సొంత గ్రామా నికి దుర్గాభవాని వచ్చింది. ఇలా కొంత కాలం వారి మధ్య దూరం జరగడంతో మానసికంగా వారిద్దరి మధ్య గొడవలు నిత్యం జరిగేవని వాటి వల్ల తాము దూర ంగా ఉంటున్నామని తెలిపింది. తనకాలపై తను నిలబడాలన్న ఆలోచనతో ఇంటి నుం చి బయటకు వెళ్లిన ఆమె ఎక్కడికి వెళ్ళినా బాబు ఉన్నాడని ఆమెకు పని ఇవ్వడం లేదని ఎలాగైనా బాబును ఎక్కడో ఒక చోట వదిలేయాలి అన్న ఉద్దేశంతో దేవ రకొండ పట్టణంలో గురువారం నాడు సాయంత్రం సమయంలో అటవీశాఖ అధి కారుల వాహనంలో బాబును వదిలేసినట్లు ఆమె స్వయంగా ఒప్పుకున్నారు. అక్కడ జరిగే పరిస్థితులను కూడా ఆమె స్వయంగా అక్కడే ఉండి చూసి బాలుడు ఏడవడంతో ఒక్కసారిగా కన్నీటి పర్యంతమై పోలీస్ స్టేషన్ కి వచ్చానని ఆమె తెలిపారు. ఇదంతా నాటకీయ పరిణామాల్లో జరగడం పోలీస్ వారు ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో అందుబాటులో ఉండి బాలుడికి రక్షణగా తల్లికి నచ్చజెప్పి వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడడంలో కథ సుఖాంతం అయింది. ప్రస్తుతం తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఐసిడిఎస్ అధికారుల సంరక్షణలో పోలీసు వారు సహకారంతో క్షేమంగా ఉన్నారు.



# సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 వరకు""30 పోలీస్ యాక్ట్ అమలు

- పోలీసు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిర్వహించవద్దు. - ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 4**



మునగాల:శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల 31 వ తేది వరకు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై బి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను,అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాణాసంచా, డీజే లు ఉపయోగించవద్దు అన్నారు...

# నారాయణగూడెం గ్రామంలోఎన్నికల నియమావళి పై అవగాహన కల్పిస్తున్న మునగాలసి.ఐ.డి రామకృష్ణారెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 4**

మునగాల:గ్రామసర్పంచ్ సంభందించి ఎన్నికల నియమాలు అమలులో భాగంగా మునగాల మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామంలో పోలీసు,జిల్లా పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్నికల నియమావళి ఎన్నికల ప్రాముఖ్యతను గురించి ప్రజలకు అర్థమయ్యేలా పోలీసు కళాబృందం కళాకారులు ఆట పాట సాంస్కృతిక కార్యక్రమాలతో చైతన్య పరిచారుఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సీ.ఐ.డి రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని, ఎన్నికల సమయంలో తగాదాలు పెట్టుకుంటే భవిష్యత్తులో సమస్యలు వస్తాయని వారికి వివరించారు. గ్రామాలు ఎన్నికల విషయంలో మంచి చరిత్రను కలిగి ఉండాలని సూచించారు. ప్రలోభాలకు గురి కావొద్దు అన్నారు. సోషల్ మీడియాలో ఇతర వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు గానీ అనుచిత పోస్టులు గాని చేయవద్దని కోరారు. ఎన్నికల సమయంలో గ్రామంలో శాంతిభద్రతులకు విగాథం కలిగించకుండా ఎన్నికల నియమావళికి లోబడి ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలని తెలియజేశారు.గ్రామంలో ప్రశాంత వాతావరణం కలిగి ప్రజలందరూ కలి సిమెలిసి ఉండాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ కుంటల రమేష్ దీన్ దయాల్, ఎస్సై బి ప్రవీణ్ కుమార్,పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, స్టేషన్ రైటర్ హెడ్ కానిస్టేబుల్ రామారావు, కానిస్టేబుల్ రవి,పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, కృష్ణ, గురులింగం సత్యం గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# పేద కుటుంబానికి అండగానిలిచిన మునగాలగౌడకుల సంఘంనాయకులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 4**

మునగాల:మండలకేంద్రంలో అమరగని రాములుగౌడ్ (హొటల్) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.అతని కుటుంబానికి గౌడ సంఘం నాయకులు 31,000 ఆర్థిక సహాయం అందజేశారు .కీర్తిశేషులు రాములు భార్య జానమ్మ మరియు కొడుకు సందీప్ గౌడ్ గౌడ కులస్తుల 31,000 వేల రూపాయలు సహాయం అందజేశారు. అలాగే గౌడ కుటుంబాల పేదవారు ఎవరైనా చనిపోతే మా వంతు సహాయం చేస్తామనిఆపదలో ఆదుకొని వారికి తక్షణ సహాయం గౌడ కులస్తులు అండగా నిలుస్తామని గౌడ సంఘం నాయకులు తెలిపారు,ఈకార్యక్రమంలో నారగాని వెంకన్న,( పెద్ద గౌడ్) మామిడి శ్రీనుగౌడ్, నారగాని వెంకయ్యగౌడ్, మండవ శ్రీనివాస్ గౌడ్, (ఆర్.ఎం.పి) గండు అంజయ్య గౌడ్,నారగాని వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య గౌడ్, కట్టెకోల బజార్ బాబు గౌడ్, కొండ రామాంజి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# జగన్నాధపురంగ్రామఅభివృద్ధికి పాటుపడతా

- సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్
- అభ్యర్థిగా.బొల్లంయమున లింగరాజు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 4**



మునగాల:మండలపరిధిలోని జగన్నాధపురం గ్రామ స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థిగా.. బొల్లం యమున. లింగరాజు. సిపిఎం పార్టీ.నిబంధనలకు కట్టుబడి ఉంటా నని. ముఖ్యపాత్ర పోషిస్తున్నాను. మొదటి నుంచి నాకు ఎలాంటి పదవులపై ఆశలు లేవు .మొదటిసారిగా నాకుఅవకాశం ఇచ్చిన.నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను .సిపిఎం పార్టీ గ్రామ పెద్దలుపార్టీకి కట్టుబడి ఉంటానని. బీసీ కులమే కాకుండా అన్ని కులాల నుంచి మద్దతు ఉండటంతో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం, చేసుకుంటానని,గ్రామ పెద్దలు ముందుండి నడిపిస్తారని గ్రామలో నాకు ప్రజల్లో మంచి సంబంధాలు ఉన్నాయని ప్రజల సహకారంతో వారికి అండగా ఉండి ముందుండి నడిపిస్తామని ఆశిస్తున్నాను...

# పెండింగ్ జాతీయ రహదారులకు నిధులు విడుదల చేయాలి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 4:**



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న పలు జాతీయ రహదారులకు నిధులు కేటాయించాలని, నిర్మాణ దశలో ఉన్న రహదారులను తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ గురువారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరిని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పార్లమెంట్ లోని ఆయన ఛాంబర్ లో కలిసి విజ్ఞప్తులు అందజేశారు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 4:**

మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో నిర్వహించిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. కొణిజెటి రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక, రవాణ, గృహ నిర్మాణం, వాణిజ్య పన్నుల, విద్య, వైద్య శాఖ మంత్రిగా సేవలు అందించారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొంత కాలం సేవలు అందించారని, అలాగే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసారని తెలిపారు. మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తహసిల్దార్ లు, ఎఫ్ఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.



# ముదిగొండలో సిపిఎం అభ్యర్థి కట్టకూరి ఉపేంద్ర ను గెలిపించండ-బీఆర్ఎస్ నేతల పిలుపు

**ముదిగొండ, డిసెంబర్ 4, నీలగిరి వార్త.**

ముదిగొండ: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముదిగొండలో బీఆర్ఎస్%–%సీపీఎం పొత్తు బలంగా కుదురుకొని ముందుకు సాగుతోంది. ఈ కూటమి తరపున పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి కట్టకూరి ఉపేంద్రను గెలిపించేందుకు బీఆర్ఎస్ ప్రధాన నాయకులు బహిర్గతంగా మద్దతు ప్రకటించారు. ముదిగొండలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ శాసన సభ్యుడు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఉపేంద్ర నేతలను కలిసి మద్దతు కోరగా, ఇద్దరు నాయకులు బీఆర్ఎస్ శ్రేణులు పొత్తు ధర్మాన్ని కచ్చితంగా పాటిస్తూ సీపీఎం అభ్యర్థిని విజయంలోకి నడిపించాలని పిలుపునిచ్చారు. కట్టకూరి ఉపేంద్రకు ఓటు వేసి ఘన విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త గ్రామం వాడా తిరిగి ప్రచారం చేయాలని సూచించారు. ముదిగొండతో పాటు మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా పొత్తులో ఉన్న సీపీఎం అభ్యర్థులను గెలిపించాలనే స్పష్టమైన సూచన ఇచ్చారు. ఈ కూటమి గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా సాగేందుకు దోహదం చేస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. సమావేశానికి బీఆర్ఎస్, సీపీఎం నాయకులు మరియు కార్యకర్తలు భారీగా హాజరై ఐక్యతను ప్రదర్శించారు.




# అసెస్మెంట్ ల కొలతలు పక్కాగా నమోదు చేయాలి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.**

**- హంటర్ రోడ్ ప్రాంతం లో నమోదిత అసెస్మెంట్ కొలతల పరిశీలన.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అసెస్మెంట్ ల కొలతలు పక్కాగా నమోదు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం హంటర్ రోడ్ ప్రాంతంలో శ్యాయంపేట జంక్షన్ విల్లాస్ రోడ్ భద్రకాళి బండ్ వైపు వేళ్ళు ప్రాంతాల్లో నమోదు చేసిన అసెస్మెంట్ ల కొలతలను కమిషనర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా బల్దియా రెవెన్యూ అధికారులు నమోదు చేసిన కొలతలను కమిషనర్ పునః పరిశీలించి నిర్ధారణ చేసి నమోదు తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి మాట్లాడుతూ నూతన నిర్మిత భవనలకు పర్మిషన్ డాక్యుమెంట్ ను పరిశీలించి అందుకు అనుగుణం గా కొలతలు నమోదు చేయాలని సూచించారు. ఈ పరిశీలన లో డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఆర్ ఐ రజనీ వార్డు ఆఫీసర్ శిరీష బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోండి

## - గవర్నర్ కు డబ్ల్యూజేఐ వినతి





**నీలగిరి వార్త హైదరాబాద్, డిసెంబర్,04**

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ గురువారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారి దృష్టికి దృష్టికి తీసుకెళ్ళింది. యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణా ప్రతాప్ (రజ్జు భయ్య), ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కప్పర ప్రసాద్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం గురువారం లోకభవన్ లో గవర్నర్ ను కలసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించింది.

రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించి అక్రిడికేషన్ల జారి ప్రక్రియలో రెండేళ్లుగా జరుగుతున్న జాప్యాన్ని యూనియన్ ప్రతినిధి బృందం గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 219 కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లలో ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియాకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిజిటల్,వెబ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని కోరింది.

ఆరోగ్య బీమా అమలులో అంతులేని నిర్లక్ష్యం గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా పరిణమించిందని యూనియన్ నేతలు గవర్నర్ ద్రుష్టికి తెచ్చారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యలు ఏళ్ళ తరబడి కొలిక్కి రాకపోవడం వల్ల జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరడం లేదన్నారు. ఈ విషయంలో సత్వర నిర్ణయం తీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచన చేయాలని కోరారు.

హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మెట్రోలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.

అదే విధంగా జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టులకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వెలువడుతున్న స్థానిక దినపత్రికల మనుగడ కోసం సమాచార శాఖ కార్యాలయంలో ఎన్ ప్యానల్ మెంట్ వేగవంతం చేయాలని, అర్హత గల పత్రికల ఎన్ ప్యానల్ మెంట్ పూర్తి చేస్తూ, పెరిగిన ధరలకు అనుగుణంగా వాటి రేట్ కార్డు పెంచాలని కోరారు.

# ఖమ్మంలో రెండు గంజాయి కేసుల్లో శిక్షలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 4:**

జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి రెండు కేసుల్లో గంజాయి నిందితులకు 20,10 సంవత్సరాల పాటు జైలు శిక్షలతోపాటు రూ. లక్ష చొప్పున జరిమానా విధిస్తూ తీర్పును గురువారం వెలువరించారు. వివరాల్లోకి వెళితే..

**గంజాయి నిందితుడికి 20 సంవత్సరాల శిక్ష**

ఖమ్మం పట్టణం వరంగల్ క్రాస్ రోడ్డులో రాజస్థాన్‌కు చెందిన నిందితుడు 22. 150 కేజీల గంజాయిని 2024 జనవరి 9న తరలిస్తున్న క్రమంలో డీటీఫ్ సీఐ విజేందర్ టీమ్ పట్టుకున్నారు. ఖమ్మం పట్టణ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎస్సై సందీప్‌రావు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఎక్సైజ్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి, చంద్రమెహన్, సరితలు పూర్తి స్థాయిలో విచారణ జరిపి చార్జీషట్ వేశారు. ఈ కేసులో ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి నిందితుడికి 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. నిందితుడు రాజస్థాన్‌కు చెందిన బాగ్ చంద్ బైర్వా (31) అనే వ్యక్తికి ఈ శిక్ష విధించారు.

**మరో కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు శిక్ష..**

ఖమ్మం పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలో బైక్‌పై 7 కేజీల గంజాయిని సూర్యపేటకు తరలిస్తున్న నలుగురిని 2022 ఏప్రిల్ 10న వేణుగోపాల్, సీఐ రాజు పట్టుకున్నారు. ఈ కేసులో కానుకుర్తి సాయి నవీన్, నేరేళ్ల శ్రీరాములు అనే ఇద్దరికి గురువారం ఖమ్మం ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి పది సంవత్సరాల జైలు శిక్ష రూ. లక్ష జరిమానా విధించారు.



**మారుశ్వర్‌రావు, బట్టు హరీష్‌లు నేటికి పరారీలో ఉన్నారు.**

రెండు కేసుల్లో 20,10 సంవత్సరాల పాటు శిక్షలు పడడం పట్ల ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ కేసు సంబంధించిన సిబ్బందిని అభినందించారు.

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఎన్నికల కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్4:**

పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదుప్ దురిశెట్టి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# 40వ డివిజన్లో తడి చెత్త పొడి చెత్త కార్యక్రమం విజయవంతం చేయాలి

**- స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి డివిజన్ ప్రజలకు పిలుపు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన తడి చెత్త పొడి చెత్త కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములై విజయవంతం చేయాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు 4 వ తారీఖు గురువారం రోజున ఉర్సు ప్రతాప్ నగర్ లో జరిగిన తడి చెత్త పొడి చెత్త సేకరణ కార్యక్రమాన్ని కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రారంభించి మాట్లాడినారు డివిజన్లోని ప్రజలందరూ తమ ఇండ్లలోని తడికి సంబంధించిన వ్యర్ధపదార్థములను ఒక బుట్టలో వేసి పొడి చెత్తకు సంబంధించిన చెత్తాచెదారాన్ని మరియొక బుట్టలో వేసి మహానగరపాలక సంస్థ పారిశుద్ధ కార్మికులకు అందించాలన్నారు ఎట్టి పరిస్థితుల్లోనైనా తమ ఇంటిలోని చెత్తాచెదారాన్ని రోడ్లపై డ్రైనేజీలలో ఖాళీ స్థలము లో వేయకూడదన్నారు ప్రజలు విచ్చలివిడిగా ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడం వలన దోమలు పుట్టుక వచ్చి మనకు హాని చేకూరు తుందని మనం ఇబ్బందులను ఎదుర్కొని అనారోగ్య పాలవుతున్నా మన్నారు మనకు ఎరువు గ్యాస్ తయార వుతు ందని దీనివల్ల మనకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు ప్రతిరోజు మీ ఇంటికి వచ్చు స్వచ్ఛ ఆటోకు తడి చెత్త పొడి చెత్తను అందించాలని స్వచ్ఛ ఆటోవాహనం వెంట వచ్చు వాలంటరీకి సరైన సమాధానంలు ఇచ్చి సహకరించాలన్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరు పల్ల భాగ్యలక్ష్మి శానిటరీ ఇన్స్పెక్టర్ మధు మోహన్ రెడ్డి సి.ఓ సునీత స్థానిక స్థానికులు మరుపల్ల గౌతం గాడి పెల్లి పద్మ ఎలేంద్ర సరిత దీపిక జయ భాగ్యలక్ష్మి ఆర్పీలు జవాన్లు కృష్ణ రమేష్ ఆదం శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.



# నిజామాబాద్‌లో ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు

- ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్
- ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పర్యటన

**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి :ది**

నిజామాబాద్ నగరంలోని పలు ఆలయాలలో మార్గశిర మాసం పౌర్ణమిని పురస్కరించుకుని నిర్వహించిన దత్త జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు ఇందూర్ అర్బన్ శాసన సభ్యులుధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ దత్త జయంతి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి దత్త స్వామివారి దివ్య దర్శనం చేసుకుని, స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తుల రద్దీతో ఆలయాల ప్రాంగణాలు కిటకిటలాడాయి.

**సమాజ సేవ, ఆధ్యాత్మిక శక్తిపై ఎమ్మెల్యే సందేశం:**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, "దత్త స్వామివారి సేవా భావం ప్రతి మనిషిలోనూ కొనసాగాలి" అనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. సర్వసాధారణ ప్రజల శ్రేయస్సు, సమాజ అభివృద్ధి మరియు ధార్మిక ప్రేరణ తమ ముఖ్య కర్తవ్యాలుగా స్వీకరించి ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమంలో భక్తులందరికీ సౌకర్యాలు, భద్రత మరియు మౌలిక సదుపాయాలు



కల్పించడమే మా ప్రథమ ప్రాధాన్యత. భక్తుల ప్రేమ, విశ్వాసం మరియు ఆధ్యాత్మిక శక్తి ఈ సమాజానికి కొత్త దిశను చూపుతాయి. ఈ పవిత్ర సందర్భంలో ప్రజలతో ఒకచోట కలసి, వారి సంతోష క్షణాలను పంచుకునే అవకాశం దొరకడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది," అని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇల్లందుల ప్రభాకర్, మఠం పవన్, ముందడ పవన్, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో హాజరై దత్త జయంతి ఉత్సవాలను విజయవంతం చేశారు.

# ప్రైవేట్ ఆస్పత్రులపై డీఎంహెచ్ఓ కొరడా

- కలెక్టర్ ఆదేశాలతో ఆకస్మిక తనిఖీలు - నిబంధనలు విస్మరిస్తే ఆసుపత్రిలు సీజే..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత సిరిసిల్ల పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ లో భాగంగా గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల సందర్భంగా ఆమె ఆస్పత్రుల నిర్వాహకులకు, డాక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రిసెప్షన్ కౌంటర్ యందు చికిత్సలకు సంబంధించిన ధరల పట్టిక వివరాలు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్, వైద్యులు మరియు సిబ్బంది వివరాలు తప్పనిసరిగా కనిపించేలా ప్రదర్శించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. అంతేకాకుండా హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలు పాటించాలని వ్యాధిగ్రస్తులకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. అర్హత కలిగిన వైద్యులు మరియు సిబ్బందిని మాత్రమే నియమించాలని డయాగ్నస్టిక్ కేంద్రాలు మరియు ల్యాబ్ లను రిజిస్ట్రేషన్ చేయాలని స్పష్టం చేశారు హాస్పిటల్ రికార్డులు మరియు సరైన మెడికల్ రిపోర్టులు క్రమంగా ఉంచాలని ఆమె హెచ్చరించారు నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న హాస్పటళ్లను రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని లేదా సీజ్ చేస్తామని ఈ సందర్భంగా డాక్టర్ రజిత తెలియజేశారు ఈ తనిఖీ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు





# గ్రామపంచాయతీ ఎన్నికల భద్రత చర్యలపై రాష్ట్ర డీజీపీ సమీక్ష



- ఉమ్మడి జిల్లా అధికారులతో కీలక సమావేశం
- శాంతియుత మరియు పారదర్శక గ్రామపంచాయతీ ఎన్నికల ర్వహణకు పోలీస్ శాఖ పూర్తి సిద్ధం.
- శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణనే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం
- స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి కామారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చేసిన సంధర్భంగా జిల్లా ఎస్పీ మరియు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం డీజీపీ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు..సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర మరియు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ల ద్వారా ఎన్నికల సంసిద్ధతను తెలియజేశారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లకు ప్రత్యేక భద్రతా ప్రణాళికలు, బౌండోవర్ చర్యలు, చెక్‌పోస్టులు, ఎన్ఫోర్స్మెంట్ బృందాల పనితీరు, స్వాధీనపు వివరాలు, పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు మొబైల్ టీమ్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ తదితర అంశాలను సమగ్రంగా వివరించారు. జిల్లా పరిధిలోని డీఎస్పీలను డీజీపీ స్వయంగా మాట్లాడి వారి పరిధిలోని భద్రతా ఏర్పాట్లు, సమస్యలు మరియు ఫోర్స్ వినియోగంపై ప్రత్యక్ష వివరాలు సేకరించారు.

రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయం ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకం అని ముఖ్యంగా స్తానిక



సంస్థల ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే వాతా వరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని అధికారులకు తెలియజేశారు. జిల్లాలోని సున్నితమైన పోలింగ్ కేంద్రాల గ్రామాల వివరాలను అడిగి అక్కడ తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు లేదా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే కార్యకలాపాలను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరు ఎన్నికల నియమనిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల అనంతరం ఆదేరోజు విజయోత్సవ ర్యాలీల యందు వివాదములు తలెత్తే అవకాశాలు ఉన్నందున ఎవరు ర్యాలీలు తీయరాదని తెలిపారు. జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ ఉన్నందున ముందస్తూ అనుమతులు తప్పనిసరి అని సూచించారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కామారెడ్డి జిల్లాలో ఎన్నికల సందర్భంలో బైండోవర్ చేసిన వ్యక్తులలో ఐదుగురు ప్రవర్తన నిబంధనలను ఉల్లంఘించగా, వారి పూచికత్తుగా చూపిన డబ్బులపై జరిమానా విధించబడింది. బైండోవర్ పేపర్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఎవరైనా బైండోవర్ సంబంధిత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానా విధించబడతుందని స్పష్టంగా తెలిపారు. అలాగే, ఈ నియమాలను మళ్లీ ఉల్లంఘించిన వ్యక్తులపై చట్టపరమైన తగు చర్యలు కూడా తీసుకోబడతాయని పేర్కొన్నారు. ప్రజల భద్రత, రక్షణ పోలీసుల ప్రధాన లక్ష్యం అని డీజీపీ గారు పేర్కొన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి, నిజామాబాద్ అదనపు కమీషనర్ బస్వారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఉమ్మడి జిల్లాల డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

# దత్త జయంతి సందర్భంగా ఎల్లారెడ్డి వైశ్య సంఘం అధ్యక్షుడు

- సిద్ది శ్రీధర్ కు ఘనంగా సన్మానం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి పట్టణంలో దత్త జయంతిని పురస్కరించుకొని ఎల్లారెడ్డి మున్సిపాలిటీ శివారులో దత్తపీఠంలో దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ ఎల్లారెడ్డి వైశ్య సంఘం అధ్యక్షుడు సిద్ది శ్రీధర్ కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఆకాశంలో అద్భుతం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆకాశంలో గురువారం అద్భుతం దృశ్యం ఆవిష్కృతమైంది. చంద్రుడు భూమికి అత్యంత దగ్గరగా, అత్యంత ప్రకాశవంతంగా కనిపించాడు. ఈ ఏడాది ఇదే చివరి 'సూపర్ మూన్' కానుంది. గురువారం కనిపించే చంద్రుడు 2042 వరకు మళ్లీ ఇంత దగ్గరగా కనిపించడని ఖగోళ నిపుణులు చెబుతున్నారు. ఈ అరుదైన ప్రకాశవంతమైన చంద్రుడిని ప్రత్యక్షంగా వీక్షించడానికి ప్రజలు ఆసక్తి కనబరిచారు.



# అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తా

- ప్రతి ఇంటికి అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని పంచాయతీ పాలన సాగిస్తా.
- పెద్దపేట గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి, పెంట సత్తయ్య.

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**



అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తానని మంచిర్యాల జిల్లా, దండేపల్లి మండలం,పెద్దపేట గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి, పెంట సత్తయ్య.అన్నారు. పెద్ద పేటలో వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసి రూపు రేఖలు మారుస్తా నన్నారు. ప్రధానంగా త్రాగు సాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, డ్రైనేజీ, పల్లె ప్రకృతి, మౌలిక వసతుల పెంపు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాదాన్యత ఇస్తూ ప్రజలకు మరింత చేరువుతూ ప్రతి ఇంటికి అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని పంచాయతీ పాలన సాగిస్తానని వారు పేర్కొన్నారు. గ్రామంలో ఇప్పటికే సాగిన అభివృద్ధి పనులు ప్రజల సమస్యలపై స్పందిస్తూ రాబోయే కాలంలో చేపట్టబోయే అభివృద్ధి పనులను, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు.ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానని ఈసారి తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు.గ్రామ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.గతం నుంచి నేటి వరకు గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన నాయకత్వం ప్రజల విశ్వాసాన్ని మరింత బలపడేలా పనిచేస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# బద్దిపల్లి గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా తాండ్ర రాజశేఖర్

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ రూరల్ మండలం బద్దిపల్లి గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా తాండ్ర రాజశేఖర్ బరిలో నిలిచారు. బిఆర్ఎస్ నాయకులు తాండ్ర రాజశేఖర్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాషాయతీర్థం పుచ్చుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బద్దిపల్లి గ్రామ బిజెపి సర్పంచి అభ్యర్థిగా తాండ్ర రాజశేఖర్ పోటీ చేస్తున్నారు. కార్యక్రమంలో మండల ఎలక్షన్ ఇన్చార్జి పొన్నం వెంకట రమణ,మండల అధ్యక్షులు కుంట తిరుపతి,మాజీ అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్,జిల్లా కౌన్సిల్ మెంబర్ వేముల అనిల్,శక్తి కేంద్ర ఇన్చార్జి పోర్తి అనిల్,డాక్టర్ సునీల్ మంగళం,పోరెడ్డి నరేందర్ రెడ్డి,బూత్ అధ్యక్షులు ముఖ్యనాయకులు,ఆరు గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.



# గౌరవపూర్ సర్పంచ్ బరిలో - బండ శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

గౌరవపూర్ అనే చిన్న గ్రామంలో బండ శ్రీనివాస్ రెడ్డి చిన్నప్పటినుండి గ్రామ అభివృద్ధి పట్ల ప్రేమ కలిగిన వ్యక్తిగా ఉన్నాడు. రైతు కుటుంబంలో పుట్టిన అతడికి పల్లె సమస్యలు రైతుల ఇబ్బందులు నీటి కొరత తెలుసుకొని సర్పంచ్ పోటీలో ఉన్నాడు,సేవా కార్యక్రమంలో గ్రామ ప్రజలలో అతని పట్ల నమ్మకం పెరిగింది సర్పంచ్ పదవి కోసం కాదు గౌరవపూర్ పోరు అభివృద్ధి కోసం పోటీ చేస్తున్నాడని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు విని తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారం కోసం ముందుండి నిలబడిన వ్యక్తిగా బండ శ్రీనివాస్ రెడ్డి అంతే కాకుండా గ్రామంలో రోడ్లు మరియు స్ట్రీట్ లైట్లు పాఠశాల అభివృద్ధి నీటి సమస్య లేకుండా అన్నిటిని పరిష్కరిస్తానని ప్రజలకు తెలియజేశారు. 8 మంది వార్డు సభ్యులు కూడా మద్దతు ఇస్తున్నారు.. ప్రజలు కూడా ప్రతి ఒక్కరూ సర్పంచ్ గా బండ శ్రీనివాసరెడ్డి కావాలని ఆశిస్తున్నారు.



# రోశయ్య జీవితం అందరికీ ఆదర్శం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి -ఉప్పల శ్రీనివాస్ గుప్త.

**నీలగిరి వార్త :**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.నగరంలోని రవీంద్ర భారతిలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి రోశయ్య నాలుగవ వర్ధంతి సభలో ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన వి6 ఛానెల్‌లో జరిగిన ప్రత్యక్ష కార్యక్రమంలోనూ మాట్లాడడం జరిగింది.రోశయ్య వర్ధంతిని పురస్కరించుకుని రోశయ్య స్మారక సంస్థ (మెమోరియల్) ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వి. హనుమంతరావును సన్మానించారు. అలాగే, రోశయ్య మెమోరియల్ ఎంపిక చేసిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు (స్కాలర్‌షిప్‌లు) పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండలి అధ్యక్షులు (కౌన్సిల్ చైర్మన్) గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభాపతి (స్పీకర్) గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ శాసన సభ్యులు (ఎమ్మెల్యే) జగ్గారెడ్డి లతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఆర్థిక సాయం అందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్ సర్వీసెస్ మెయిన్స్, ఇంటర్వ్యూలకు ఎంతమంది ఎంపికైన ఆర్థిక సహాయం అందిస్తాం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాద్ ప్రజా భవన్ కేంద్రంగా యూ.పీ.ఎస్సీ ఇంటర్వ్యూకు ఎంపికైన యాభై మందికి గురువారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెక్కులు పంపిణీ చేశారు. సివిల్ సర్వీసుల్లో విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని తపిస్తున్న అందరికీ తన అభినందనలు తెలిపారు. రాష్ట్రం నుంచి ఎంత ఎక్కువ మంది ఎంపిక అయితే రాష్ట్రానికి అంత మంచిదని భావించి ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అపారమైన మేధస్సు ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఎంపిక కాలేక పోతున్నారన్న సమాచారం తెలుసుకొని ఆ ఇబ్బందులు తీర్చేందుకు సింగరేణి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మెయిన్స్ కు ఎంపికైన వారికి లక్ష రూపాయలు ఆ తర్వాత ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి మరో లక్ష రూపాయల ఆర్థిక సాయంతో పాటు ఢిల్లీలో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. ఔత్సా హికులకు లక్ష రూపా యల ఆర్థిక సాయం అందిస్తే పుస్తకాలు, ప్రయాణం, కోచింగ్ వంటి అవసరాలకు ఉపయోగ పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావించి ఈ పథకాన్ని తీసుకొచ్చిందని తెలి పారు. మొదటిసారి 140 మంది మెయిన్స్ కు ఎంపిక కాగా అందులో 20 మంది ఇంటర్వ్యూకు ఎంపిక అయ్యారని వారికి రెండు దశల్లోనూ లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించామని అన్నారు. గత సంవత్సరం 20 మంది ఇంటర్వ్యూకు వెళ్లగా అందులో ఏడుగురు సివిల్ సర్వీసెస్ కు ఎంపిక కావడం అభినంద నీయం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డితో పాటు యావత్ క్యాబినెట్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువమంది సుమారు 202 మంది మెయిన్స్ కు ఎంపిక కాగా అందులో 50 మంది ఇంటర్వ్యూకు ఎంపిక అయ్యారని మునుముందు ఈ సంఖ్య వందకు దాటి వెళ్లాలని అన్నారు. ఇంటర్వ్యూ కు వెళ్లే సమయంలో ఢిల్లీలో ఎలాంటి ఇబ్బంది ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సహాయం అందించేందుకు అక్కడ ప్రత్యేక ప్రతినిధి బృందం ఉంటుందని అన్నారు. ఇంటర్వ్యూ కు వెళ్లే అభ్యర్థులు విజయం సాధించాలని రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేయాలని తనకు చెప్పారని డిప్యూటీ సీఎం వివరించారు. ఇంటర్వ్యూ కు వెళ్లే అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం యావత్తు మద్దతుగా ఉంటుందని విజయం సాధించి రావాలని కోరారు. సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలియజేశారు. ముందుగా సంస్థ సీ.ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ పేద వర్గాల నుంచి కూడా అభ్యర్థులు సివిల్స్ పరీక్షల్లో విజేతలుగా నిలవాలి అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సివిల్స్ అభయహస్తం పథకానికి సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా సంపూర్ణ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. మొదటి ఏడాది మంచి స్పందన లభించిందని, రెండో ఏడాది రెట్టింపు స్పందనతో పాటు ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు ఫైనల్స్ కు ఎంపికవడం అభినందనీయమన్నారు. ప్రిలిమ్స్ లో పాస్ అయిన వారితో పాటు ఫైనల్‌కు ఎంపికైన వారికి కూడా లక్ష రూపాయల చొప్పున ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించడంతో అభ్యర్థులు ఇతర సమస్యలపై దృష్టి మరల్చకుండా ఏకాగ్రతతో పరీక్షలకు సిద్ధమయ్యే అవకాశం ఏర్పడిందని, ఈసారి 50 మంది అభ్యర్థులు ఫైనల్ ఇంటర్వ్యూ లకు ఎంపిక అవడం దీనికి ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయ నతో పాటు సంస్థ డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ బి వెంకన్న ఫైనల్ ఇంటర్వ్యూలకు ఏ విధంగా సంసిద్ధం కావాలి అనే అంశం పైన చక్కని సూచనలు చేశారు.

## ఢిల్లీ పర్యటనలో బీసీ బిల్లుల పెండింగ్‌పై సీఎం ఎందుకు మాట్లాడలేదు

- బీసీ సాధికారిత సంఘం ధ్వజంలి
- ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ డిమాండ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఢిల్లీలో డిసెంబర్ 1 నుంచి శీతాకాల పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పటికీ కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో మన రాష్ట్రం నుండి మార్చి 17న ఉభయ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదంకై కేంద్రానికి పంపిన రెండు రిజర్వేషన్ల బీసీ బిల్లులు (బిల్ నెంబర్ 3, బిల్ నెంబర్ 4) గత 8 నెలల నుంచి పెండింగ్‌లోనే ఉన్నాయని, నేటి సమావేశాల్లో వాటిని చర్చకు ప్రవేశపెట్టకపోవడం దుర్మార్గమైన చర్య అని పొలాస నరేందర్ తీవ్రంగా మండిపడ్డారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో ఢిల్లీ పర్యటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీలతో భేటీ అయినప్పుడు పెండింగ్‌లో ఉన్న ఈ బీసీ బిల్లుల గురించి చర్చించకపోవడంలో ఆంతర్యం ఏమిటని నరేందర్ ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై మాటిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి, అఖిలపక్షంతో, బీసీ జేఏసీ నేతలతో కలిసి కేంద్రంపై ఒత్తిడి తేవాలని, పార్లమెంటును స్తంభింపజేసి, ఢిల్లీని దిగ్బంధించాలని ఆయన డిమాండ్ చేశారు.

**బీసీ బంధులో పాల్గొన్న ఆర్టీసీ ఉద్యోగుల జీతాలు కట్ చేయడంపై ఆగ్రహం**

బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ నవంబర్ 18న జరిగిన బీసీ బంధులో పాల్గొన్న సుమారు 700 మంది ఆర్టీసీ ఉద్యోగుల జీతాలకు కట్ చేయడం పట్ల నరేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బీసీ రిజర్వేషన్ల అమలు పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుపుతుందని, బీసీ వర్గాలకు ఈ చర్య అర్థమౌతుందని అన్నారు. బీసీ సంఘాలు చేపట్టిన బందుకు మద్దతు తెలిపిన ప్రభుత్వం, నిరసనలో పాల్గొన్న ఉద్యోగులను వేధింపులకు గురిచేయడం సరికాదని, బీసీ సాధికారిత సంఘం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిలుపుదల చేసిన జీతాలను వెంటనే చెల్లించాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని పొలాస నరేందర్ హెచ్చరించారు

## డిసెంబర్ 9 లోపు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో డాక్టర్ సినారే కళామందిరం వేములవాడ నందు తెలంగాణ ఉద్యమ కారుల ఉద్యమ కళాకారులఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ఉద్యమ కళాకారులను గుర్తించటానికి డిసెంబర్ 9 తేదీ లోపు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయుట కొరకు ప్రకటన జారీ చేయగలరని ఉద్యమ కారుల కళాకారుల పక్షాన ప్రజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము అలాగే తేదీ 7 డిసెంబర్ ఆదివారం రోజున 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాదులోని ఆల్వాల్ చౌరస్తా జయశంకర్ సార్ ప్రాంగణం నందు ఒకరోజు శాంతియుత దీక్ష కార్యక్రమం జరుగును ఉద్యమకారులు కళాకారులు పాల్గొని విజయవంతం చేయగలరని తెలియజేస్తున్నాము తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్రలో వివిధ జిల్లాల నుండి ఉద్యమకారులు కళాకారులు హాజరై విజయవంతం చేసినవారందరికీ పాల్గొన్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలను ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు తెలియజేశారు






## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి - దిమనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



మేడ్చల్ జిల్లా కొంపల్లి జయదర్శని కాలనిలోని సాయిబాబా ఆలయంలో గురువారం దత్త జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవితంలో సన్మార్గంలో పయనం సాగిం చాలని, ఆధ్యాత్మిక మార్గం మనసుకు ఉల్లాసాన్ని, చైతన్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఆధ్యాత్మికతతో జీవితం మరింత సార్థకమవుతుందని అభిప్రాయపడ్డారు. వేడుకలకు ముందుగా సాయి బాబా ఆలయంలో మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రాంబాబు, పూజారి, భక్తులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో వైరా పోలీసుల ఫుట్ పెట్రోలింగ్

**నీలగిరి వార్త వైరా:**



రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో వైరా పోలీసులు తమ సిబ్బంది తో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తు న్నారు. గతములో ఎన్నికలలో ఘర్షణలు జరిగిన గ్రామాలలో వైరా పుష్పాల రామారావు ఆధ్వర్యంలో సెక్టార్ అధికారి పవన్ యేసు మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గొల్లపూడి గ్రామములో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు.

## తాడ్వాయి ఆశ్రమంలో దత్త జయంతి రథోత్సవం వైభవం

- శబరిమాత ఆశ్రమంలో ప్రత్యేక పూజలు
- రథోత్సవంలో పాల్గొన్న పైడి ఎల్లారెడ్డి.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకుని తాడ్వాయిలోని శబరిమాత ఆశ్రమంలో నిర్వహించిన దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు భక్తి పారవశ్యంతో, కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఆశ్రమం నుంచి నిర్వ హించిన రథోత్సవ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పవిత్రమైన రథోత్సవ ఉత్సవంలో ముఖ్య అతిథిగా పైడి ఎల్లారెడ్డి పాల్గొన్నారు. ఆయన దత్తాత్రేయ స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. రథోత్సవం ఆశ్రమం ప్రాంగణంలో ప్రారం భమై, ప్రధాన వీధుల గుండా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రథాన్ని లాగుతూ, భజనలు, కీర్తనలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావర ణాన్ని సృష్టించారు. పైడి ఎల్లారెడ్డి సైతం భక్తులతో కలిసి రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ, దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సమాజంలో ఆధ్యాత్మిక భావం, సేవా గుణం పెంపొందాలని ఆకాంక్షించారు. ఆశ్రమ నిర్వాహకులు, స్థానిక భక్తులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో చురుకుగా పాల్గొన్నారు. దత్త జయంతి సందర్భంగా ఆశ్రమం పరిసరాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయాయి.?? వార్త ముఖ్యాంశాలుతాడ్వాయి శబరిమాత ఆశ్రమంలో దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు ఘనం. -కన్నుల పండువగా సాగిన స్వామివారి రథోత్సవం.- రథోత్సవంలో పాల్గొన్న పైడి ఎల్లారెడ్డి. - ఆశ్రమ ప్రాంగణంలో భక్తుల సందడి.

## డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

డ్రైనేజీలో పడి శ్వాస ఆడక పోవడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అతనిని పోలీసులు ప్రభుత్వ హాస్పిటల్ తీసుకొచ్చి చికిత్స చేయించారు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు, ఇతను ఆచూకీ తెలియడం లేదు, ఇతన్ని గుర్తుపట్టిన వ్యక్తులు కానీ, అతని యొక్క బంధువులు ఎవరైనా ఇతన్ని గుర్తుపట్టినట్లయితే పట్టణ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగలరు.

## హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు వారి సహకారంతో శుక్రవారం రోజున రక్తదాన శిబిరం

- రక్తదానానికి యువకులు ముందుకు రావాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని,ఈ రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొనాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సామాజిక బాధ్యత భాగంగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారు రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈ సంవత్సరం కూడా హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నంబర్ కి తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు క్లస్టర్ హెడ్ రూపేష్,కామారెడ్డి బ్రాంచ్ మేనేజర్ నరేష్ గౌడ్,సామల ప్రకాష్ ను పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఆర్య వైశ్య నూతన అధ్యక్షుని ఘన సన్మానం

**నీలిగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సిద్ధి శ్రీధర్ గుప్తా గారిని స్థానిక మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ప్రజాసేవలో ముందుంటారని వారు ఎల్లప్పుడూ దానధర్మాల్లో వెనకడుగు వేయరని అలాగే వ్యాపార పరంగా ఆర్యవైశ్యులు చాలా ముందంజలో ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు అలాగే నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి సిద్ధి శ్రీధర్ గుప్తా గారు ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఉన్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు రాచకొండ రవీందర్ రాచకొండ హరిబాబు స్వామి ఆదిమూలం సతీష్ కుమార్ ఇమ్రాన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు





# కొవ్వూరులో డి డి ఓ కార్యాలయం ప్రారంభం

**కొవ్వూరు డివిజనల్ అభివృద్ధి అధికారి డి డి ఓ కార్యాలయం ఆధునీకరణ, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం**

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు: పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా ప్రజలకు పరిపాలన వ్యవస్థ అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటున్నారని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా 77 డిడిఓ కార్యాలయం వర్చువల్ విధానంలో గురువారం ప్రారంభించినట్టు కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక కొవ్వూరు మెయిన్ రోడ్‌లో ఆధునీకరించిన కొవ్వూరు డివిజనల్ అభివృద్ధి అధికారి డిడిఓ కార్యాలయాన్ని ఎమ్మెల్యే



ముప్పిడి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు డీ ఎల్ డీ వో ఏ. స్లివా రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "ఈ వ్యవస్థ ఏర్పాటు ప్రధాన ఉద్దేశ్యం ప్రజల అవసరాలను నేరుగా, సమర్థవంతంగా తీర్చడమే. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం మరియు ప్రజలకు పరిపాలన వ్యవస్థను అందుబాటులో ఉంచడం ప్రధాన లక్ష్యాలు", అని అన్నారు., జిల్లా పరిషత్ నిధులు 10 లక్షలు, మండల పరిషత్ నిధులు 9 లక్షల వెరసి, మొత్తం 19 లక్షల రూపాయల వ్యయం ద్వారా డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఆధునీకరించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంతమనణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ ఏఎంసి చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చిన్ని ఎం.పి.పి. కాకర్ల నారాయుడు కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు చాగల్లు మండల జనసేన పార్టీ అధ్యక్షులు ,, ఉప్పులూరు చిరంజీవి ఎంపిడివో లు, కార్యాలయ సిబ్బంది,ఇతర స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సేవలో రచ్చమర్రి గ్రామ వీరుడు

మంత్రాలయం డిసెంబర్ 4 (నీలగిరి వార్త)



కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం రచ్చమర్రి గ్రామానికి చెందిన రైతు కుటుంబంలో గుడు గుడు గోవిందు,గుడు గుడు నరసమ్మ దంపతులకు జన్మించిన వీరేంద్ర, అగ్నివీర్ నియామకాల్లో ప్రతిభ చూపారు. హైదరాబాద్ లో శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం బోయ వీరేంద్ర హర్యానాలో విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు. మారుమూల గ్రామం మంత్రాలయం మండలం రచ్చమర్రి గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన వీరేంద్ర విద్యాభ్యాసం పదవ తరగతి మాధవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివారు. అగ్నివీర్ నియామకాల్లో ఎంపికై దేశ సేవకై అంకితమైన వీరేంద్ర కు స్థానికులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడలోని సుదీక్షన్ ఫౌండేషన్ ద్వారా వందమంది దివ్యాంగులకు జైపూర్ లెగ్స్, కాలిపర్స్ ఇవ్వడం జరిగిందని ట్రస్ట్ ప్రతినిది తెలిపారు. సుదిక్షన్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉభయగోదావరి జిల్లాలకు మరియు ఇతర జిల్లాలకు చెందిన, 20 మంది దివ్యాంగులకు జైపూర్ లెగ్స్ ఇప్పించడం జరిగింది. కొవ్వూరు నుండి విజయవాడ వెళ్లి రావడానికి ప్రయాణ ఖర్చుల నిమిత్తము ఆర్థిక సహాయం అందించిన దాతలు డాక్టర్ మూర్తి ,టీచర్ మోహన్, జోడాల వెంకటేశ్వరావు, మనోజ్ లకు ధన్యవాదములు తెలిపారు. ట్రస్ట్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, వేములూరి రాజు ప్రభాస్ లు మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించిన దాతలకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేసారు. కుత్రిమ అవయవాలు కావలిసిన వారు తమ సంస్థ ను సంప్రదించవచ్చని తెలిపారు.



# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**కొవ్వూరు భవన నిర్మాణ బోర్డును తక్షణమే పునరుద్ధించకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ నంబూరు శివన్నారాయణ అన్నారు .**

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు ప్రైవేటు ఎలక్ట్రికల్ ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని "సభ" నిర్వహించారు. ఈ సభకి రోగల హరీష్ కుమార్ అధ్యక్షత వహించారు. యూనియన్ ప్రెసిడెంట్ రొంగల హరీష్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ సభ్యులు అందరూ పోస్టల్, బ్యాంకు లలో కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి. రమణ మాట్లాడుతూ గత 6 సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి బోర్డు పథకాలను నిలుపుదల చేశారనీ తక్షణమే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బోర్డు పునరుద్ధరించి, పెండింగ్ లో ఉన్న క్లైమ్ లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిసెం బర్15వ తారీఖున చలో కలెక్టరేట్ పిలుపు జయప్రదం చేయండి. లి ఐ.యఫ్.టి.యు రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నాగేశ్వరరావు, ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఈమని గ్రీష్మ కుమార్ లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 1 నుంచి 14 వరకూ ప్రచార ఆందోళన లు 15 న ఛలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. చలో కలెక్టరేట్ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. అనంతరం కార్మికులు కొవ్వూరు పట్టణ లో "బైక్ ర్యాలీ " లేబర్ కమి షనర్ కార్యాలయం వరకు వరకు నిర్వహి ంచినారు. అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యాల అధికారికి వినతి పత్రం అంద జేశారు భవన నిర్మాణ బోర్డును తక్షణమే పునరుద్ధరించకపోతే హైకోర్టును ఆశ్రయిస్తాంలి-పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హైకోర్టు అడ్వకేట్ నంబూరి




శ్రీమన్నారాయణ ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన కోరికలను తక్షణం పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బి వో సి బోర్డును పునరుద్ధరించకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బి ఓ సి కార్మికులు జరుగుతున్న ఆందోళన కు పౌరహక్కుల సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూని యన్ గౌరవ సలహాదారు ఈమని మల్లిక, గౌరవ అధ్యక్షులు పద్దాల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మరపట్ల శ్రీనివాస్, ఏపీ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కావూరి రాజేష్, ఉపాధ్యక్షులు, పెండ్యాల వీరబ్రహ్మం, శిరపరపు రామ శ్రీను, జాయింట్ సెక్రటరీ సిహెచ్ దానియేలు, గుండా బత్తుల రాజేష్ కోశాధికారి చిన్నప్ప శ్రీనివాస్, కొమ్ము రామకృష్ణ, నాయకులు నూకరాజు, అధిక సంఖ్యలో ఎలక్ట్రికల్ ప్లంబింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# మెగా పిటిఎం 3.ఓ కు ఎమ్మెల్యే - వై.బాలనాగి రెడ్డి కి ఆహ్వానం

మంత్రాలయం, డిసెంబర్ 4 (నీలగిరి వార్త)

మంత్రాలయంప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా పిటిఎం 3.ఓ కు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి ఆహ్వానం పత్రిక అందజేశారు. గురువారం మండల పరిధిలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలోని ఆయన స్వగృహంలో ఆయన్ను కలుసుకొని సమావేశ నిర్వహణ పై వివరించారు. మండల పరిధిలోని రచ్చమర్రి గ్రామ సమీపంలో ఉన్న ఏపి మోడల్ స్కూల్ లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో హాజరవుతారని ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అశోక్ నాయక్ తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వస్తామని చెప్పారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో మోడల్ స్కూల్ సిబ్బంది ప్రసాద్, షరీఫ్ వలి, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సమస్యలను పరిష్కరిస్తున్న - టిడిపి నాయకులు

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కలిసి ఐ పంగిడి గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపిస్తున్నారు జొన్న బాలకృష్ణ తన సొంత నిధులతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపిచ్చారు మరి కొన్ని సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నరు పంగిడి గ్రామంలో గల శ్రీ కృష్ణుడి గుడి వెనకాల ఉన్న వీధి చాలా చెత్తతో ఉండడం చూసి ఆ వీధి యొక్క డ్రైనేజీ చెత్తతో నిండి నీరు సిమెంటు రోడ్డు పైకి రావడం డ్రైనేజీ అధ్వానంగా ఉండడంనే గమనించి ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ ఆ యొక్క పరిసరాలను పంచాయితీ సిబ్బంది తో మరియు ఉపాధి హామీ పథకం వారిచే ఆ వీధిని డ్రైనేజీని శుభ్రపరిచారు . చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని టిడిపి సీనియర్ నాయకులు జొన్న



బాలకృష్ణ తెలియజేయడం జరిగింది వీధి లైట్లు వెలగడం లేదని పంచాయతీ ఎలక్ట్రికల్ సిబ్బందికి తెలియజేశారు తొందరలోనే బాగు చేయిస్తామని అక్కడున్న ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న జొన్న బాలకృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు మండలం తెలుగు యువత అధ్యక్షులు మరియు ఎంపీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లా నాగరాజు సోషల్ మీడియా అధ్యక్షుడు సిరిబొమ్మల నరేష్ బీసీ సెల్ ఆర్గనైజింగ్ డైరెక్టర్ కామన బుల్లి రాజు సిద్ధ గాని రాంబాబు బుడిగిన రత్నం రాజు ఆత్కూరి నాగేంద్ర మరియు పంచాయతీ వర్కర్స్ ఉపాధి హామీ వర్కర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తోట రామకృష్ణ ఆధ్వర్యంలోకోటి సంతకాల సేకరణ కార్యక్రము

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొవ్వూరు నియోజవర్గ వైసిపి ఇన్చార్జ్ తలారి వెంకట్రావు ఇచ్చిన పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఇచ్చిన పిలుపుమేరకు మాజీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ పెద్దేవం గ్రామంలో గురువారం 10,11 వ వార్డ్ లో జరిగింది. కార్యక్రమం భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సంతకాల సేకరిస్తూ నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకట్రావు కి మద్దతుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అని తోట రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు,వార్డు మెంబర్లు కంకిపాటి రవి,బూత్ కన్వీనర్ కోడి గంగారావు ,పూలపల్లి ప్రకాష్, వాసంశెట్టి దుర్గా,కాకులపాటి గన్నమ్మ పసలపూడి రాజశేఖర్ , వైసీపీ కార్యకర్త లు పాల్గొన్నారు.



# శ్రీ మఠంలో వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు వై.సితారామి రెడ్డి

మంత్రాలయం, డిసెంబర్ 4 (నీలగిరి వార్త)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం గురువారం వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు వై.సీతారామి రెడ్డి విచ్చేశారు. వీరు శ్రీ మఠం కారిడార్ కు చేరుకోగానే సహాయ పీఆర్వో హెూన్నళ్ళి వ్యాసరాజు ఆచార్, కుర్డి జయతీర్థ ఘనస్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని కుంకుమార్చన మహా మంగళహారతి చేపట్టారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శించుకుని విశేష పూజలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రామాంజనేయులు, అంజి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రసిద్ధ్ కృష్ణ పేలవ బౌలింగ్



రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డేలో టీమిండియా ఓటమికి ఒక ఆటగాడి పేలవ ప్రదర్శన ప్రధాన కారణమని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఆ ఆటగాడి కారణంగానే గెలుస్తుందనుకున్న మ్యాచ్ చేజారిందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో టీమిండియా 4 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ఓటమికి ప్రధాన కారణం భారత పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ పేలవ బౌలింగ్ అని చెప్పవచ్చు. ఈ మ్యాచ్‌లో ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీసినప్పటికీ, భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. 8.2 ఓవర్లు బౌలింగ్ చేసిన అతను ఏకంగా 85 పరుగులు ఇచ్చాడు. అతని ఎకానమీ రేటు 10.20గా ఉండటం గమనార్హం. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ (102), రుతురాజ్ గైక్వాడ్ (105) సెంచరీలతో చెలరేగారు. ఈ భారీ స్కోరుతో టీమిండియా విజయం ఖాయమని అందరూ భావించారు. అయితే, దక్షిణాఫ్రికా 49.2 ఓవర్లలోనే 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రస్తుతం 1-1తో సమమైంది.ఈ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్‌గా ప్రసిద్ధ్ కృష్ణ నిలిచాడు. మహమ్మద్ షమీ వంటి అనుభవజ్ఞులైన బౌలర్లు జట్టులో అవకాశం కోసం ఎదురుచూస్తుండగా, ప్రసిద్ధ్ కృష్ణ ఇలాంటి ప్రదర్శన చేయడం అతని కెరీర్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. షమీ వంటి బౌలర్లు ఉండి ఉంటే ఫలితం వేరేలా ఉండేదని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. దక్షిణాఫ్రికాతో రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డేలో ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీసి ఉండవచ్చు. కానీ, అతను భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో ప్రసిద్ధ్ కృష్ణ 8.2 ఓవర్లలో 85 పరుగులు ఇచ్చాడు. ఈ కాలంలో అతని ఎకానమీ రేటు 10.20గా ఉంది. రాయ్‌పూర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో, భారత బౌలర్లలో ప్రసిద్ కృష్ణ అత్యధిక పరుగులు చేసిన బౌలర్‌గా నిలిచాడు. ప్రసిద్ కృష్ణ పేలవమైన ప్రదర్శన తర్వాత, అతని వన్డే కెరీర్ ఇప్పుడు ప్రమాదంలో పడింది. మహమ్మద్ షమీ వంటి ప్రాణాంతకమైన, అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్ టీమిండియాలో అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో మహమ్మద్ షమీ ఆడి ఉంటే, టీమ్ ఇండియా బౌలింగ్ దాడి గణనీయంగా బలంగా ఉండేది. సిరీస్ నిర్ణయాత్మకమైన మూడో వన్డే డిసెంబర్ 6న విశాఖపట్నంలో జరగనుంది. ఆ తర్వాత 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది.



## దక్షిణాఫ్రికాపై కోహ్లీ ఆధిపత్యం..

భారత క్రికెట్ 'రన్ మెషిన్' విరాట్ కోహ్లీ మరోసారి మైదానంలో తన ఆధిపత్యాన్ని చాటుతున్నాడు. దక్షిణాఫ్రికాతో రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో కోహ్లీ అద్భుతమైన 102 పరుగులు చేసి తన అంతర్జాతీయ కెరీర్‌లో 84వ శతకం సాధించాడు. ఈ సిరీస్‌లో అతని ఫామ్ అద్భుతంగా ఉంది, ఎందుకంటే మొదటి మ్యాచ్ తర్వాత వరుసగా రెండో మ్యాచ్‌లోనూ అతని బ్యాట్ నుంచి సెంచరీ వచ్చింది. ఈ సెంచరీతో కోహ్లీ వన్డే క్రికెట్‌లో మొత్తం 53 సెంచరీలు పూర్తి చేశాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ప్రారంభ వైఫల్యం తర్వాత విరాట్ కోహ్లీ అద్భుతంగా పుంజుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న సిరీస్‌లో అతని బ్యాట్ ఫైర్ మీద ఉంది. రాయ్‌పూర్‌లో చేసిన 102 పరుగుల సెంచరీతో ఇప్పుడు ఆఫ్రికన్ జట్టుపై అతని వన్డే సెంచరీల సంఖ్య 7కి చేరుకుంది. ఈ ప్రదర్శనతో కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్‌లో భారత్ కోసం కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నాడని స్పష్టంగా తెలుస్తోంది. వన్డే ఫార్మాట్‌లో సెంచరీల రికార్డులో విరాట్ కోహ్లీ ప్రస్తుతం అగ్రస్థానంలో ఉన్నాడు. గణాంకాలను పరిశీలిస్తే, కోహ్లీకి శ్రీలంక బౌలర్లు బాగా నచ్చారు. అతను శ్రీలంకతో ఆడిన 56 మ్యాచ్‌లలో 54 ఇన్నింగ్స్‌లలో అత్యధికంగా 10 సెంచరీలు సాధించాడు. ఆ తర్వాత వెస్టిండీస్ ఉంది, దీనిపై కోహ్లీ 43 మ్యాచ్‌ల్లో 9 సెంచరీలు నమోదు చేశాడు. వన్డే సెంచరీలలో సచిన్ టెండూల్కర్ (49) రెండో స్థానంలో, రోహిత్ శర్మ (33) మూడో స్థానంలో ఉన్నారు.రాయ్‌పూర్‌లో 102 పరుగులు చేసి అవుటైన కోహ్లీకి ఇప్పుడు విశాఖపట్నంలో జరిగే మూడో వన్డేలో చరిత్ర సృష్టించే సువర్ణావకాశం ఉంది. అంతర్జాతీయ క్రికెట్ మూడు ఫార్మాట్‌లలో (టెస్ట్, వన్డే, టీ20) కలిపి 28,000 పరుగులు పూర్తి చేయడానికి కోహ్లీకి ఇప్పుడు కేవలం 90 పరుగులు మాత్రమే అవసరం. మూడో మ్యాచ్‌లో ఈ పరుగులు చేస్తే సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర తర్వాత ఈ ఘనత సాధించిన ప్రపంచ మూడో బ్యాట్స్‌మెన్‌గా నిలుస్తాడు.దక్షిణాఫ్రికాపై 33 వన్డేల్లో, విరాట్ కోహ్లీ 31 ఇన్నింగ్స్‌లలో 1741 పరుగులు చేశాడు, 50ం పరుగుల 15 సార్లు సాధించాడు, ఇది ప్రోటీస్‌పై ఏ భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన అత్యధిక స్కోరు. రాయ్‌పూర్‌లో తన సెంచరీతో, విరాట్ కోహ్లీ ఇప్పుడు 34 వేర్వేరు వేదికల్లో వన్డే సెంచరీలు సాధించాడు, వివిధ మైదానాల్లో అత్యధిక సెంచరీలు చేసిన టెండూల్కర్ రికార్డును సమం చేశాడు.



## డెవాల్డ్ బ్రెవిస్ బ్యాటింగ్ మైండ్ బ్లోయింగ్

టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సౌతాఫ్రికా యువ బ్యాటర్, చెన్నై సూపర్ కింగ్స్ హిట్టర్ డెవాల్డ్ బ్రెవిస్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత్‌తో రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో

అతని బ్యాటింగ్ అద్భుతంగా ఉందని కొనియాడాడు. ఈ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన సౌతాఫ్రికా 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 358 పరుగుల భారీ స్కోర్ చేసింది. విరాట్ కోహ్లీ(93 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 102), రుతురాజ్ గైక్వాడ్(83 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 105) సెంచరీలతో చెలరేగగా.. కెప్టెన్ కేఎల్ రాహుల్(43 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 66 నాటౌట్) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్(2/63) రెండు వికెట్లు తీయగా.. నండ్రే బర్గర్(1/43), లుంగి ఎంగిడి(1/51) చెరో వికెట్ తీసారు.అనంతరం సౌతాఫ్రికా 49.2 ఓవర్లలో 6 వికెట్లకు 362 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్(98 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 110) సెంచరీతో చెలరేగగా.. మాథ్యూ బ్రిట్జ్‌కే(64 బంతుల్లో 5 ఫోర్లతో 68), డెవాల్డ్ బ్రెవిస్(34 బంతుల్లో ఫోర్, 5 సిక్స్‌లతో 54) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ రెండేసి వికెట్లు తీయగా.. హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్ చెరో వికెట్ పడగొట్టారు.కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ శతకాలతో చెలరేగినా తనను డెవాల్డ్ బ్రెవిస్ బ్యాటింగ్ ఆకట్టుకుందని అశ్విన్ ట్వీట్ చేశాడు. అతని బ్యాటింగ్ బాక్సాఫిస్ హిట్ అని ఎక్స్‌వేదికగా పేర్కొన్నాడు. 'బ్రేవ్ బాల్ ఈజ్ బాక్సాఫిస్'అని ట్వీట్ చేశాడు. అతని ఫియర్‌లెస్ గేమ్ అమోఘమని, అద్భుతమైన సినిమాను చూసినట్లుందని పేర్కొన్నాడు. డెవాల్డ్ బ్రెవిస్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను తమవైపు మలుపు తిప్పాడు. 5 భారీ సిక్స్‌లతో భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు.



## టీ20 క్రికెట్‌లో రోహిత్ రీఎంట్రీకి రెడీ

టీమిండియా టెస్టు, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన ఈ స్టార్ బ్యాటర్, దేశవాళీ టీ20 టోర్నమెంట్ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.రోహిత్ శర్మ తన సొంత జట్టు ముంబై తరపున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లలో ఆడేందుకు ఆసక్తి చూపించినట్లు సమాచారం. ఈ విషయాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్ వర్గాలు ధృవీకరించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. ముంబై జట్టు లీగ్ దశలో అద్భుత ప్రదర్శనతో నాకౌట్‌కు చేరడం ఖాయంగా కనిపిస్తోంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లు డిసెంబర్ 12 నుంచి 18 మధ్య జరగనున్నాయి. ప్రస్తుతం రోహిత్ శర్మ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడుతున్నారు. ఈ సిరీస్ డిసెంబర్ 6న ముగుస్తుంది. ఆ తర్వాత రోహిత్ ముంబై జట్టుకు అందుబాటులో ఉంటారు.2024 టీ20 వరల్డ్ కప్ విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ టీ20 ఫార్మాట్‌లో బ్యాట్ పట్టుకునేందుకు సిద్ధమవ్వడం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాబోయే ఐపీఎల్ సీజన్‌కు సన్నాహకంగా రోహిత్ ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా, హిట్ మ్యాన్ మరోసారి టీ20ల్లో మెరుపులు మెరిపించనుండటం ముంబై జట్టుకు అదనపు బలాన్ని చేకూర్చనుంది.








# బాహుబలి కోసం జపాన్‌కు ప్రభాస్ స్పిరిట్ షూట్‌కు తాత్కాలిక బ్రేక్

గ్లోబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. ముందుగా ప్రకటించిన ప్రకారం జపాన్‌లో బాహుబలి : ది ఎపిక్ స్పెషల్ ప్రీమియర్‌కు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ గురువారం జపాన్‌కు వెళ్లాడు. ఈవెంట్‌కు బాహుబలి ప్రాంచైజీ నిర్మాత శోభు యార్లగడ్డ కూడా హాజరు కానున్నారు. బాహుబలి : ది ఎపిక్ జపాన్‌లో డిసెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మేరకు మేకర్స్ డిసెంబర్ 5, 6వ తేదీల్లో స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేశారు. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రమోషన్స్ టైంలో జపాన్‌లో తాను కలవలేకపోయిన అభిమానులను కలుస్తానని హామీనిచ్చాడని తెలిసిందే. వారికిచ్చిన మాట ప్రకారం జపాన్‌లో అభిమానులతో చిట్‌చాట్ చేయనున్నాడు. ఇదిలా ఉంటే యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ప్రభాస్, తృప్తి డిమ్రిపై వచ్చే కొన్ని సన్నివేశాలను కూడా ఇటీవలే షూట్ చేశారు. షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్న ప్రభాస్ జపాన్ టూర్ అయిపోగానే మళ్లీ స్పిరిట్ షూట్‌తో బిజీగా కానున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ మారుతి-ప్రభాస్ కాంబోలో రాజాసాబ్ వస్తుందని తెలిసిందే. హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా లాంచ్ చేసిన పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది.

# చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజం నటి రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్య

చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజమని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. సినిమా అన్నాక విజయాలు, అపజయాలు..నష్టాలు, లాభాలు కూడా సహజమని అన్నారు. తన భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. కంపెనీ మూసివేశారనే వార్తలను ఖండించారు. ఆ సమయంలో మీడియాలో వచ్చిన రూమర్స్ గురించి ప్రస్తావించారు. క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి అలవాటు పడ్డారు. వాస్తవానికి, ఆ వార్తలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. నాకు నిజానిజాలు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండడమే మంచిది. సమయం వచ్చేవరకూ ప్రజలకు అసలు నిజమేమిటనేది తెలియదు. జాకీ భగ్నానీపై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నాడో నేను దగ్గర నుంచి చూశాను. కంపెనీ మూసేశారని రాశారు. అతడు నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు ఆదరణ సొంతం చేసుకోలేదన్నమాట వాస్తవమే. కానీ, కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా చాలా నష్టపోయాం. ఇండస్ట్రీలోని ప్రతి నిర్మాతకు అలా జరుగుతుంది. ఒకనొక సమయంలో అమితాబ్‌బచ్చన్‌కు కూడా ఇలానే జరిగింది. ఎదుగుతున్న సమయంలో ఇదంతా ఒక దశ అని రకుల్ అన్నారు. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్ (౦÷ఖబఠజా ఐబీపజీస), టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేక పోయింది.

# ఉదయ్‌పూర్‌లో రష్మిక-విజయ్‌ల డెస్టినేషన్ వెడ్డింగ్ పెళ్లి ఎప్పుడో ఇప్పుడే చెప్పలేనన్న క్యూట్ రష్మిక



టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ -రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరపున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందించింది. రూమర్స్‌ను ఖండించలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరించలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, వివరాలు ఎప్పుడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పుడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్?రష్మికలు ఇప్పటి వరకు ఎంగేజ్మెంట్ ఫోటో కాని, అధికారిక అనౌన్స్‌మెంట్ చేయకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది. ఎప్పుడు అధికారిక సమాచారం వస్తుందోనని నెటిజన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. గీత గోవిందంతో హిట్ కాంబినేషన్‌గా నిలిచిన విజయ్-రష్మిక, ఆ తర్వాత డియర్ కామ్రేడ్‌లో కూడా అదే కెమిస్ట్రీని కొనసాగించారు. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో సినిమాకు జోడీగా నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి., రీల్ లైఫ్ కపుల్‌గా ప్రారంభమైన వారి బంధం ఇప్పుడు రియల్ లైఫ్ వరకూ వెళ్తోందన్న ఊహాగానాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి దీనిపై ఎప్పుడు క్లారిటీ ఇస్తారనేది చూడాలి. ఇక రష్మిక కెరియర్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ అందుకుంటుంది.






# మనశంకరవరప్రసాద్ నుంచి మరో పాట 8న విడుదలకు చిత్రబృందం సన్నాహాలు

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'మన శంకరవర ప్రసాద్' చిత్రం నుంచి తాజాగా రెండో పాట విడుదల తేదీ ఖరారైంది. ఇప్పటికే విడుదలైన మొదటి పాట 'మీసాల పిల్ల' భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం తదుపరి పాట అప్‌డేట్‌తో అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. 'శశిరేఖ' అనే పేరుతో రాబోతున్న ఈ రెండో పాట డిసెంబర్ 8న విడుదల కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ పాటకు సంబంధించిన ప్రోమో డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తుండగా.. మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా వంటి అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.